# రైతు సంక్షేమమే తెలంగాణ సర్కారు ధ్యేయం



పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 13, నవంబర్, 2022 16 పేజీలు

## మైనింగ్ శాఖకు మామూళ్ల మత్తు!

2 లో..



- పట్టించుకోని మైనింగ్ అధికారులు
- భద్రాచలం నుండి లారీలద్వారా జీరో ఇసుక తరలింపులు
- కొన్ని ఇండ్లలోని గోడలకు పగుళ్లు

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్: మైనింగ్ శాఖ తన విధులను తాను సక్రమంగా నిర్వహించని కారణంగా ఆకేరును రోజుకు వందల ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా కావాలనే పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేని ఇటుక బట్టీలు అక్రమంగా మట్టి తరలింపు. భద్రాచలం నుండి లారీలద్వారా జీరో ఇసుక తరలింపులు జరుతున్నా మైనింగ్ శాఖ ఎందుకు కట్టడి చెయ్యడంలేదో అనేదానిపై ప్రజల్లో మైనింగ్ తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక క్వారీలు ఉండా వాటికి సక్రమమైన పత్రాలు ఉన్నాయో లేదో అనే అనుమానాలు కూడా వ్యక్త మవుతున్నాయి.



రహదారులనే కల్లాలుగా ఉపయోగిస్తున్న రైతులు

## కల్లాల నిర్మాణంపై.. పట్టింపేదీ?

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్

జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న నూర్పిడి కల్లాల జాడ కనిపించడం లేదు. రోడ్లన్నీ పంట నూర్పిడి కల్లాలుగా మారాయి. 2020-21 నుండి ఈ పంట కల్లాల నిర్మాణం చేపట్టారు. రైతులు మాత్రం వీటి నిర్మాణంపై ఆసక్తి చూపడం లేదు. ప్రతి సీజన్‌లో రైతులు వరి పంటలు కోయగానే ధాన్యాన్ని ఆరబెట్టడానికి ఈ కల్లాలను వాడుకోవాల్సి ఉంటుంది. కానీ వీటిపై రైతులు ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు. తమకున్న కొద్దిపాటి వ్యవసాయ భూముల్లో ఈ కల్లాల నిర్మాణానికి కొంత స్థలం పోతే వృధా అవుతుందనే భావనలో రైతులు ముందుకు రావడం లేదు. ఎక్కువ భూములున్న కొంత మంది రైతులు కల్లాల నిర్మాణానికి ముందుకు వచ్చి నిర్మించుకున్నారు.



2 లో..

## చిరుత పులి కలకలం



రాయపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో చిరుత పులి కలకలం సృష్టించింది. చిరుత పులి చిన్న లేగదూడపై దాడి చేయడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురి అవుతున్నారు. వెంటనే ఫారెస్ట్ అధికారులు చొరవ చూపి సమీప రైతులను అప్రమత్తం చేయాలని ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్తులు తమ తమ పశువులను వ్యవసాయ క్షేత్రాల్లో ఉంచకూడదని పలువురు చర్చించుకుంటున్నారు.

## అన్యాక్రాంతమవుతున్న వాగు భూమి..!

పట్టింపులేని రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారులు..!!



16లో..

## పిల్లల్లో నిమోనియా వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏఎన్ఎంలు, ఆశాలు అప్రమత్తంగా ఉండాలి
- తల్లిదండ్రులు నూమోనియాపై అవగాహన కలిగి ఉండాలి
- ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య



16లో..

వెంకటాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త : వెంకటాపూర్, ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ నుమోనియా డే సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో వచ్చే నుమోనియా జబ్బుపై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది.

# మైనింగ్ శాఖకు మామూళ్ల మత్తు

(మొదటి పేజీ తరువాయి..)

నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం వద్దఉన్న క్వారి వద్ద 6సంవత్సరాల క్రితం బాంబుపేలి ఇద్దరు మృతి చెందితే నాడు ఏ చర్యలు తీసుకోలేదు. ఇక రియల్ ఎస్టేట్ వ్యాపారులది మరీ బరితెగింపు తమ ఇస్టాను సారంగా బ్లాసింగ్‌లు పెడుతున్నా ఇదేమిటని ప్రశ్నించే నాదుడే కరువైనాడు. మైనింగ్ శాఖ పట్టించుకోక పోతే జిల్లా అధికారులు చర్యలు తీసుకునే అవకాశమే లేదా? రెండు రోజులక్రితం నెల్లికుదురు మండలంలోని నైనాల శివారులో ఉన్న వెంకటేశ్వర క్రషర్‌లో గతంలో ఎప్పుడు వినబడని రీతిలో బారి శబ్ధంతో పేలిన బాంబులకు దాదాపు 4కిలోమీటర్ల పరిదిలో ఉన్న గ్రామాలోని ప్రజలు భూకంపం అనుకుని ఒక్కసారిగా ఇండ్లలో నుండి ఉరుకులు పరుగులు తీసి రోడ్లపైకి వచ్చారంటే ఏ స్థాయిలో ఈ బాంబుల మోతలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కొన్ని ఇండ్లలోని గోడలకు పగుళ్లు వచ్చాయి. ఈ క్వారీకి కిలోమీటరు దూరంలో ఉన్న తండాలపైకి పేలిన రాళ్లు వచ్చిపడ్డాయి ఒక వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి అంటేనే ఎంత శక్తి వంతమైన బాంబులను ఈ బ్లాసింగ్‌లకు ఉపయోగించారో అంచనా వెయ్యవచ్చు. ఇంత శక్తివంతమైన పేలుడు పదార్థాలకు మైనింగ్ శాఖ ఏవిదంగా అనుమతి ఇచ్చిందో అర్థం కావడంలేదని. మైనింగ్‌తో ఈ బాంబులు పేల్చేవారు కుమ్మక్కు కావడం వల్లనే సాద్యమవుతుందనే అభిప్రాయాన్ని ఈ ప్రాంతంలోని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రషర్ మిషన్‌లో 10ఏండ్లకింద ఒక వ్యక్తి చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ క్రషర్ మిషన్ వల్ల ప్రాణనష్టం లేకుండా ఉండే విదంగానే అనుమతులు ఉండాలి కాని చుట్టూ తండాలు మధ్యలో గుట్టలు అక్కడే క్రషర్ మిల్లు, ఈ క్రషర్ వల్ల తమ ప్రాణాలకు ముప్పుఉందని ఇప్పుడు గాయాలతోనే ప్రారంభమైందని వెంటనే ఈ వెంటేశ్వర క్రషర్ మిషన్‌ను సీజ్ చేసి ఓనర్‌ను అరెస్ట్ చెయ్యాలని అసలు నడిపించు కోవడానికి పత్రాలు ఉన్నాయో లేదో అనే అనుమానాలను గిరిజన ప్రజలు వ్యక్తం చేశారు. అలానే 9ఏండ్లక్రితం కొరివి మండలం గుండ్రాతి మడుగు వద్ద ఉన్న క్రషర్ వద్దపేలిన బాంబులకు పశువుల కాపరి చనిపొయాడు. రెండు సంవత్సరాల క్రితం బయ్యారం సత్యనారాయణ పురం మధ్యలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెట్టిన బ్లాసింగ్‌లకు వ్యక్తి చనిపొయాడు. ఇంకా వెలుగులోకి రానివి ఎన్నో కాని కండ్ల ముందు జరిగిన వాటిపైన కూడా కఠిన చర్యలు తీసుకోని కారణంగానే ఈ బరి తెగింపులకు పాల్పడు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. .జిల్లాకేంద్రం చుట్టూ బాంబుల మోతలు మోగుతున్నా, పట్టించుకోవడం లేదంటేనే అధికారుల తీరును అనుమానించాల్సి వస్తుంది, ప్రతిరోజు అనుమతి లేకుండా అక్రమంగా ఆకేరు వాగునుండి వందల ట్రాక్టర్ల ద్వారా తరించ బడుతున్నా, పోలీసు, మైనింగ్ ,రెవిన్యూ శాఖలు మౌనంగా ఉంటున్నాయి. ఈ శాఖలపై రాజకీయ ఒత్తిడి కారణం కావచ్చని ఇంకా ఆర్థిక పరమైన లావాదేవీలు ఏమైనా ఉండి ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రదానంగా అనుమతి లేని ఇసుక, మట్టి క్వారీలలోని బాంబుల అనుమతిపై ప్రత్యేక నిఘాను ఉంచాల్సిన మైనింగ్ శాఖయే కుమ్మక్కు కావడం వల్లనే ఈ అక్రమ తోలకాలకు స్వేచ్ఛ ఏర్పడిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రజల నుండి మైనింగ్ శాఖ తీరుపై తీవ్రవ్యతిరేకత పెరగడానికి కారణం ఏలాంటి కట్టడి లేకపోవడమే దీనికితోడు జిలా యంత్రాంగం కూడా పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం వల్లనే ఈ అక్రమ తరలింపు అనుమతిలేని బ్లాస్టింగ్‌లు సాగుతున్నాయనే విమర్శలను మూటగట్టుకుంటున్నారు.

# కల్లాల నిర్మాణంపై పట్టింపేదీ?

(మొదటి పేజీ తరువాయి..)

కానీ వాళ్లకు సకాలంలో బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పంట కల్లం నిర్మాణం కోసం రూ. 85 వేలు, ఒక్కొక్క యూనిట్‌కు చెల్లిస్తుంది. బిసి, ఓసిలకు రూ. 75 వేల చొప్పున చెల్లిస్తుంది. దీనికి తోడు ఉపాధి హామీ పథకంలో బిల్లులు సకాలంలో రావడం లేదనే కారణాలతో రైతులు ముందుకు రావడం లేదు. దీంతో రాత్రి వేళల్లో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గో బ్యాక్

### విభజన చట్టం హామీలను అమలు చెయ్యాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



**మామునూర్ నవంబర్ 12ప్రభాతవార్త:**
ఖిలా వరంగల్ మండలం కరీమాబాద్ సీఐటీయూ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో దేశప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్రన్నికిరాకనూ నిరసిస్తూ నల్లబ్యాడ్జీల తో సాకరాశికుంట వద్ద నిరసన కార్యక్రమము చేమడం జరిగిందిఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.బిజేపి ప్రభుత్వం కార్పొరుట్ శక్తులకు అనుకూలంగా ప్రజా వ్యతిరేక విధానాలను దేశ వ్యాప్తంగా అమలు చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తుల పరం చేయడం కోసం ప్రయత్నం కొనసాగాస్తుంది. కార్మిక చట్టాలను నిర్వీర్యం చెయ్యకుండా ఆపాలని, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం, మరోవైపు నిత్య అవసరాల సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేద మధ్య తరగతి కార్మిక వర్గం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే అగ్గించాలని లేని పక్షంలో రాబోయే రోజులలో ప్రజలు నిన్ను గద్దె ద్పిప రోజులు దగ్గర పడ్డాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గున్నాల ప్రబాకర్, ఉపేందర్, సరిత,అప్పాజీ, శ్రీవాణి, సదానందం, మహిబూబ్, యాకూబ్‌పాషా, అనిత, భార్గవ, బేగం,అదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ కడియం

**ధర్మసాగర్ నవంబర్12 ప్రభాతవార్త:**
ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పాక మల్లయ్య కొద్ది నెలల కిత్రం గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్ లోని ఒక ప్రవైట్ ఆసుప్రతిలో శస్త్ర చికిత్సకు పెద్ద మెత్తంలో ఖర్చు కాగా వారి కుటుంబ సభ్యులు దర్మసాగర్ గ్రామ సన్పంచ్ ఎర్రబెల్లి శరత్ చొరవతో మాజీఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకు వెల్లగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి లక్ష రూపాయలు మంజూరు చేయించి శనివారం బాదిత కుటెంబ సభ్యులకు అందజేశారు. ఈ సంధర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమ పథకాలు ఆపన్న హస్తంలా నిరుపేదలకు భరోసా కలిగిస్తుందని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురం సర్పంచన మునిగాల యాకోబు, రాయగూడెం సర్పంచ్‌వాంకుడోతు రాజమణి మొగిలి, పెద్దపెండ్యాల మాజీ ఎంపిటిసి తోట నాగరాజు, కడియం యువసేన నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి.హఫీజ్, చిలుక విన్ను తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ రహదారితో మారనున్న ఎల్కతుర్తి మండల రూపు రేఖలు

### మెదక్ సిద్ధిపేట్ టు ఎల్కతుర్తి నేషనల్ హైవే రోడ్డు

### నేషనల్ హైవే రాకతో ఆకాశాన్నంటనున్న భూముల ధరలు

**ఎల్కతుర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త**
రామగుండం యూరియా ప్లాంట్ ఫర్టిలైజర్ సంబంధిత ఎరువుల సమృద్ధి కర్మాగారాన్ని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్, సిద్ధిపేట్ టు ఎల్కతుర్తి ఎన్‌హెచ్ 765 డీజీఐ 134 కిలోమీటర్ల దూరంతో రూ. 1461 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేస్తూ రామగుండంలో మోడీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న క్రమంలో ఎల్కతుర్తి మీదుగా పోతున్న హైవేతో ఎల్కతుర్తి మండలంలో సంబరాలు అంబరాన్నంటాయి.

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జాతీయ రహదారుల వల్ల రాష్ట్రాలు మెరుగుపడతాయని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే రోడ్లు, ఉత్తమమైన రవాణా సౌకర్యాలు, మెరుగుపర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉత్పాదకత స్థిరత్వం భవిష్యత్తు తరాల కోసం రవాణా సౌకర్యం ఎంతగానో అవసరమని బీజేపి నాయకులు మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ అన్నారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతగానో అవసరమని ఆయా రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు నాయకులు రాజకీయాలకతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలి కానీ రాష్ట్రానికి భారత ప్రధాన మంత్రి రాకను వ్యతిరేకిండంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మండల కేంద్రంలో నిర్మాణం కానున్న నేషనల్ హైవే రోడ్డు వల్ల మండలంలోని 19 గ్రామాలు అనేక విధాలుగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని ప్రజలకు తెలుపుతూ, అదే విధంగా ఇండ్లు, వ్యవసాయ భూముల ధరల, ప్లాట్ల ధరలు పెరగడంతో పాటు కొత్త నిర్మాణాలు, విద్యాసంస్థలు నిర్మితమై మండల రూపురేఖలు మారుతాయని, మార్పు చెంది అభివృద్ధి దశకు వెళ్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేయడం వల్ల కొంత మంది చిరవ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉన్నందున వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా బీజేపి నాయకులు విజ్ఞప్తి చేసినారు.





# మండలంలో ఘనంగా సిగపురం ఇందిర జన్మదిన వేడుకలు

### 25ఫీట్ల ఇందిర కటౌటన ఏర్పాటు చేసిన అభిమానులు

**ధర్మసాగర్ నవంబర్12 ప్రభాతవార్త:**
పిసిసి సభ్యులు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు దర్మసాగర్ మండల కేంద్రంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సం ధర్బంగా ఆయన మాట్లాడుతూ సింగపురం ఇందిర రాజకీయాల్లో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ప్రజా ఆశిస్సులతో నిండ నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలినారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీలు రొండి రాజు, జాలిగాపు వనమాల సారయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, వార్డు సభ్యులు పాక మల్లన్న, మండల ప్రదాన కార్యదర్శి గొట్టం శ్రీను, మండల ఉపాద్యాక్షులు వక్కల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు జాలిగాపు ధుర్గయ్య, కొత్తపెల్లి బిక్షపతి, సారజి కుమారస్వామి, మహిళ అధ్యక్షురాలు ఠాకూర్ ఉమా, జిల్లా నాయకులు అంకం రాజకుమారి, జాలిగామ లక్ష్మి, కొంతం కొమురమ్మ, గ్రామ మహిళ అధ్యక్షురాలు యామిణి, కార్యదర్శి గుర్రపు స్వర్ణలత, గ్రామ యూత్ ఉపాధ్యాక్షులు, గంగారపు శ్యాం, సీనియర్ నాయకులు రావుల భూపాలన రెడ్డి, వేణు మహెందర్ రెడ్డి, బొల్లెడ పాపి రెడ్డి, కెమిడి శ్రీనివాస్ రెడ్డి, నఒట్టె చార్లిన్, మేకల రాజయ్య,నేరెల్ల రవి, దివాకర్, అజితన తదితరులు పాల్గొన్నారు.



# అన్నారం దర్గాలో అక్రమ వసూళ్లను నియంత్రించాలి



**పర్వతగిరి, నవంబర్ 12, ప్రభాతవార్త**

అన్నారం దర్గాలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద దర్గా అన్నారం షరీఫ్ దర్గాను భక్తులు అనేక రాష్ట్రాల నుండి 1000ల సంఖ్యలో పవిత్రమైన అన్నారం షరీఫ్ దర్గాను దర్శించడం జరుగుతుందన్నారు. దర్గాకు వచ్చే భక్తుల నుండి అక్రమ వసూళ్లపకు పాల్పడుతున్న భక్తులు జేబుల్లో సైతం డబ్బులు అక్రమంగా గుంజుకుంటూ భక్తులను ఇబ్బంది పెడుతున్న దర్గా సిబ్బందిపై తక్షణమే జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ని కలిసి దర్గాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టే విధంగా ఉద్యమం చేస్తామని ఆయన అన్నారు. దర్గాలో ఇప్పటి వరకు 22మంది సిబ్బంది ఉన్నత అధికారుల అండదండలతో అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా సిబ్బంది ఆదయమే రోజువారిగా పెడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ పార్టీ అద్యక్షులు గడ్డం జనార్ధన్, యూత్ అధ్యక్షుడు సన్నీరావు, కుమార్, జిల్లా కనకయ్యు, బొట్ల వెంకటేశ్వర్లు, గడ్డం కుమార్, కజోళ్ల పాల్గొన్నారు.

## పంటలకు పందుల బెడద

# పంటచేలకు రైతుల కాపలా

### కట్టడికి కుక్కల అరుపుల మైకులు

**(పరకాల-ప్రభాతవార్త)**

పరకాల మండలంలోని వివిధ గ్రామాలలో పందులు పంటచేలను నాశనం చేస్తున్నయి.జనారణ్యంలోకి పందులతో పాటు అడవి పందులు కూడా ఉన్నాయని రైతులు చెబుతున్నారు.ప్రతిరోజు రాత్రి పంట చేల్లపై పందులు దాడి చూస్తూ పత్తి, కూరగాయల పంటచెల్లను నష్టపరుస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి సేద్యం చేసు_ంటే చూస్తుండగానే మేకుమ్మడిగా వస్తున్న పందుల మంద పంటచేలను దుక్కి దెన్నినట్లుగా నష్టానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు చలి విపరీతంగా ఉన్నప్పటికీ కాపలా కాయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొన్నాయని చెబుతున్నారు.ఈ క్రమంలో రైతులు కుక్క అరుపులను రికార్డు చేసి ప ంట చెల్ల వద్ద మైకులు అమర్చుకుంటున్నారు. .సేద్యం చేయడానికి పంట పెట్టుబడి పెట్టగా అది కూడా వచ్చేలా లేదని ఆందోళన చెందుతున్నారు.ఇటీవల పరకాల శివారులో పంట చెల్ల రైతులు ప ందుల బెడదను నివారించడానికి పరకాల పురపాలక సంఘం కమిషనర్‌కు రైతులు వినతి పత్రం సమర్పించారు కూడా.కాగా పాములు తెళ్ళ మధ్య బిక్కు బిక్కు మంటూ పంట చెల్లకు కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లోక్ ఆదాలత్ ద్వారా

# 139 కేసులు పరిష్కారం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి కోర్టులో లోక్ ఆదాలత్ ద్వారా మొత్తం 139కేసులు పరిష్కారం అయ్యాయని మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో పిఎల్‌పి కేసులు 22, సివిల్ కేసులు 2 , డ్రంక్ అండ్ డ్రైవ్ 105, మెంటినెన్స్ కేసులు, మూడు క్రిమినల్ కేసులు, ఐదుగురు చెక్ బౌన్స్ కేసులు , ఒకటి ఆడ్మిషన్ కేసు మొత్తం కలిపి 139 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. న్యాయవిజ్ఞాన సదస్సులో గౌరవ మెజిస్ట్రేట్ వినిల్‌కుమార్ మాట్లాడుతూ లోక్ ఆదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు వినియోగించుకుని కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. చాలా సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాంబాబు, మాధవి, సురక్ష, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, రాజేంధర్, నర్సయ్య, భూషణ్, సుమలత, గోపి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మరిపెడ, నవంబర్ 12, ప్రభాతవార్త:**



గత కొంతకాలంగా మున్సిపాలిటీ కేంద్రంలో భిక్షమెత్తుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గుర్తు తెలియని వృద్దుడు మృతి చెందిన సంఘటన శనివారం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారని, అకస్మాత్తుగా మృతి చెందాడన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర విభజన చట్టం హామీలను

# తక్షణమే అమలు చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 12, ప్రభాతవార్త:**




ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం హామీలను తక్షణమే అమలు చేయాలని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలను రాష్ట్రంలో ఏర్పాటుచేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేశ్శారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సూర్య ప్రకాశ్, సింహాద్రి, రాజేష్, వినోద్, నితిన్, ఉపేందర్, చందు, నవీన్, సురేష్, అఖిల్, మహేష్, తరుణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ

# ఒకరి అరెస్ట్

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

గంజాయితో పట్టుబడ్డ ఒకరిని బుధవారం అరెస్ట్ చేసినట్లు భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలోని కేటికే 6వ గని సమీపంలోని సింగరేణి స్కూల్ వద్ద మధ్యాహ్నం తనతో పాటు ఎస్ఐ స్వప్నకుమారి ఆద్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక వ్యక్తి కనపడటంతో తనిఖీ చేయగా 500 గ్రాములు గంజాయి దొరికిందన్నారు. అట్టి వ్యక్తిని విచారించగా భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీకి చెందన పోతరాజు వెంకటేష్ అతని సోంత గ్రామం రామవరం కాగా సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నారని అన్నారు. కొన్ని రోజుల క్రితం భద్రాచలం అటవీ ప్రాంతం నుండి ఎండు గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఎక్కువ ధరకు విక్రయించాలని చూస్తుండగా సింగరేణి స్కూల్ ప్రహరి వద్ద పట్టుకోవటం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, తాగుతున్నట్లు కాని తెలిస్తే 9440795253 లేదా 100 డయల్ చేయాలని సీఐ రాజిరెడ్డి వివరించారు.



# నేరాలు-దారుణాలు

# సిపిఎం నాయకులు ముందస్తు అరెస్ట్

**నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**




సిపిఎం నాయకులను నర్సంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, సిపిఐ నాయకులు మియపురం గోవర్ధన చారి, గుంపెల్లి మునిశ్వర్, ఎంఆర్‌పిఎస్ కళ్ళెపెల్లి ప్రణయదీప్‌లను అర్ధరాత్రి నర్సంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.

# పలుషాపుల్లో చోరి

**చేన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలోని పలు షాపుల్లో శుక్రవారం రాత్రి కొంత మంది వ్యక్తులు చోరిలకు పాల్పడినట్లు బాదితులు తెలిపారు. ప్రధాన రహదారి చెంతనే ఉన్నటువంటి కుసుమ నరేందర్‌కు చెందిన శివసాయి పాన్‌షాపు గోడపై వెంటిలేటర్ నుంచి లోపలికి చొరబడ్డారన్నారు. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట యదేచ్ఛగా తిరిగుతూ చోరిలకు పాల్పడుతున్నారన్నారు. లోనికి ప్రవేశించి కొంత నగదుతో పాటు చికెన్ సెంటర్‌లో ఉన్న కోళ్లను సైతం ఎత్తుకెళ్లారన్నారు. అలాగే ఎదురుగా ఉన్నా అడుప అనిల్‌తో పాటు ముంజ సుధాకర్ అనే చిరు వ్యాపారుల షాపుల్లో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. బాదితులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. సమాచారాన్ని సేకరించి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

# క్షుద్రపూజల కలకలం

**కురవి, నవంబర్ 12, ప్రభాతవార్త:**



ఇప్పుడున్న ఆధునిక యుగంలో కూడా కొంత మంది మూఢనమ్మకాలతో వివిధ రకాల పూజా కార్య క్రమాలు నిర్వహించుకొని అనేక ఇబ్బందులకు గురవుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇదే క్రమంలో శనివారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో క్షుద్ర పూజల కలకలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వంగాల వెంకట రమణా చారి తన భార్యతో కలిసి హైద్రాబాద్‌కు శుభకార్యానికి వెళ్లారు. ఈ క్రమంలోనే ఇంటి ప్రక్కన ఉన్నవారు రమణాచారి ఇంట్లోకి వెళ్లి చూడగానే పెద్ద పెద్ద ముగ్గులు, నిమ్మకాయలు ఉండడంతో ఏదో పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయని, వెంటనే హైద్రాబాద్‌లో ఉన్న వెంకట రమణా చారికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని చుట్టప్రక్కల వారు వెంటనే గ్రామ పెద్దలకు చూపించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని

# పరామర్శించిన కొమొరెడ్డి కరం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో సూర సాయిరెడ్డి కుమారుడు గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరం శనివారం పరామర్శించారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఆలాగే గ్రామంలో పలువురిని కలిసి పలు విషయాలను చర్చించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, నర్సయ్య, తదితరులున్నారు.

పరకాల వార్త

# సీనియర్ జర్నలిస్టును సన్మానించిన జడ్పీచైర్మన్

పరకాల, నవంబర్ 12, ప్రభాతవార్త

పరకాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టును జిల్లా జడ్పి చైర్మన్ సన్మానించారు. శనివారం తెలంగాణ సారసవత పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 33 జిల్లాల సర్వసంతో వేరువేరుగా గ్రంథాలు ప్రచురించుటకు పూనుకున్నారు. దీనిలో భాగంగానే వివిధ అంశాలపై వేరువేరు కవులు, రచయితలతో హన్మకొండ జిల్లా సమగ్ర దర్శిని గ్రంథంను ప్రచురించి శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్ ఆవిష్కరించారు. 44మంది కవులు, రచయితల రచనలతో ప్రచురించిని ఈ గ్రంథంలో పరకాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు రచయిత రేపాల నర్సింహారాములు రచించిన స్వాతంత్ర్య ఉద్యమంలో హన్మకొండ జిల్లా ప్రమరితమైనది. మెమొంటోతో సత్కరించారు. తెలంగాణ సారసతవ పరిషత్ చైర్మన్ శివారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, ప్రొఫేసర్ బన్న ఐలయ్య, ఎన్‌వివన్.చారి తదితరులు పాల్గొన్నారు.



పుస్తక ఆవిష్కరణ సందర్భంగా జడ్పిచైర్మన్ రచిత రేపాల నర్సింహారాములును శాలువా

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నాగుర్ల

పరకాల, నవంబర్ 12, ప్రభాతవార్త



పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు దార్ల కమలాకర్ అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆయన కుటుంబ సభ్యులను తెలంగాణ రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ టీవి రిపోర్టర్ చిన్న వయస్సులోనే మృతిచెందడం చాలా బాదాకరమని ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని తెలిపారు. చట్టం రిపోర్టర్ శివకుమార్ తండ్రి బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి వైద్య సదుపాయానికి సహాయ సహకారాలు అందిస్తామని గుర్తు చేశారు. విలేకరులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెన్నుదన్నుగా ఉంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన వెంట వరికెల కిషన్‌రావు, సంతోష్‌రావు, బాబురావు, దేవారావు ఉన్నారు.

# ఐవా అసోసియేషన్ జాతీయ సభ్యులుగా కొక్కిరాల రాకేష్‌రావు

పరకాల, నవంబర్ 12, ప్రభాతవార్త



అఖిల భారత వెలమ అసోసియేషన్ ఐటి, ఎన్ఆర్ఐ జాతీయ కమిటీ సభ్యుడిగా పరకాల పట్టణానికి చెందిన డిజయోద సాఫ్ట్వేర్ సంస్థల అధినేత కొక్కిరాల రాకేష్‌రావును నియమించినట్లు హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అఖిల భారత వెలమ అసోసియేషన్ అధ్యక్షుడు పాపారావు తెలిపారు. రాకేష్‌రావు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఐవా ఐటి, ఎన్ఆర్ఐ కమిటీ సభ్యులుగా నియమించామని ఆయన సేవలు వెలమ అసోసియేషన్‌కు చాలా అవసరమని అన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

రాయపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త

మత స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రొయ్యపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఉచిత రొయ్యపిల్లలను పంపిణీ చేస్తున్నారన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ మండల నరేష్‌నాయుడు, సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మంత్రి నరేంద్రమోదీ గో బ్యాక్

## విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్

పర్వతగిరి, నవంబర్ 12, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో ప్రధానమంత్రి గో బ్యాక్ అంటూ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ప్రజాస ంఘాల నాయకులకు పోలీసులు అరెస్ట్ చేశారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాసి యాకుబ్,మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇంచార్జ్ మాసాని గోపాల్‌ను అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండి ంచాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రజా వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తుంది.పన్నులు పెంచడంతో పాటు ఉపాధి కూడా లేకుండా చేస్తుంది.ప్రభుత్వరంగ స ంస్థలను కార్పొరేట్ శక్తుల పరం చేయడం కోసం ప్రయత్నం కొనసాగిస్తుంది.కార్మిక చట్టాలను నిర్వీర్యం చెయ్యకుండా ఆపాలని ఇప్పటికే 80 శాతం ప్రభుత్వ సంస్థలను అమ్ముకానికి పెట్టడ ం జరిగిందని మరోవైపు నిత్యవసరాల సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి కార్మిక వర్గం ప్రజలు కొనలేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది.ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.ఇప్పటికే డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం మూలంగా ప్రజలు ఆగంఅవుతున్న పరిస్థితి ఉంది.వారి జీవన పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందిఅని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో రాబోయే రోజులలో ప్రజలు నిన్ను గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయి అని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రిటైర్డ్ కార్మికులకు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించే అవకాశం

భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



సింగరేణి రిటైర్డ్ కార్మికులు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్‌ను సమర్పించే అవకాశం కల్పించటం జరిగిందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జూన్ నెలలో జీవన్ ప్రమాణ్ ఆన్ బోరి ంగ్‌కు సంబంధించి పూరి స్థాయి ఉత్తర్వులు పొంది పోర్టల్‌లో రిటైర్డ్ ఉద్యోగులు తమ లైవ్ సర్టిఫికెట్ సమర్పించే అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. నవంబర్ నెల నుండి రిటైర్డ్ ఉద్యోగులు సమీప ఆధార్ కేంద్రం, మీ సేవ కేంద్రం, బయోమెట్రిక్ ఆధారిత మీ సేవ కేంద్రాల్లో జీవన్ ప్రమాణ్ ద్వారా తమ వేలి ముద్రలను బయోమెట్రిక్ పరికరం ద్వారా ఉంచి సమర్పించాలన్నారు. ఇంటి నుండి ఎప్పుడైనా లైవ్ సర్టిఫికెట్ అవకాశంను వినియోగించు కోవాలని సూచించారు. సిఎంపిఎఫ్, పెన్షన్, లైవ్ సర్టిఫికెట్ కోసం జీవన్ ప్రమాణ్ పోర్టల్లో ఒకే మాధ్యమం ద్వారా విడివిడిగా నవంబర్ నెల నుంచి సమర్పించే అవకాశం కల్పిస్తున్నట్లు

# పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన అడీషనల్ కలెక్టర్

రాయపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని, బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని శనివారం అడీషనల్ కలెక్టర్ అడీషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వకడే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పీడీ సంపత్‌రావు, ఎంపిడివో జీ.కిషన్, ఎంపివో తుల రామ్మోహన్, సర్పంచ్‌లు గారె నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మహిళా నాయకురాలు వనజారాణి, కార్యదర్శులు గుగులోతు అవోక్, వెంకటేష్, రాజేష్, శాంతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల పోడు సర్వేలో గందర గోళం..?

## -పర్యవేక్షణ చేసే వారేరి...!

మల్హర్‌రావు, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలో పోడు సర్వేలో గందరగోళం నెలకొంది. సర్వేను తప్పుల తడకగా నిర్వహిస్తూ అర్హులైన పోడు రైతుల సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అందిన కాడికి దోచుకుంటూ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనమే తాడిచర్ల పోడు ఆర్ఓఎఫ్ఆర్ అన్‌లైన్ రిజిస్ట్రార్‌లోని సీరియల్ నంబర్ 338గల నంబర్‌లో కొండేల నర్సయ్య అనే నిరుపేద రైతు పేరు నమోదు అయ్యింది. కాగా బాధిత రైతుతో పాటు కుటుంబ సభ్యులు ఫోటో దిగేందుకు వెళ్లగా విచిత్రమైన సంఘటన ఎదురైంది. పంచాయతీ కార్యదర్శి నియమించుకున్న ఓప్రయివేటు వ్యక్తి నీవు ఫోటో దిగావు వెళ్లి పో అంటూ బాధిత రైతుతో దరుసుగా ప్రవర్తించాడు. వెంటనే అధికారులు రంగంలోకి దిగి రిజిస్ట్రార్ పరిశీలించగా అందులో బాధిత రైతు ఫోడు దిగకున్న దించినట్లు రైతు యొక్క వేలి ముద్రను ఫోర్జరీ చేయడం గమనార్హం. ఇదే కాకుండా తాడిచర్ల పోడు సర్వే రిజిస్ట్రార్‌ను సమగ్రంగా విచారణ చేపడుతే భారీగా అవకతవకలు బయటపడే అవకాశం ఉంది.

# ఫోటోగ్రాఫర్లకు ఫోటో ఎగ్జిబిషన్స్ దోహదం

మల్హర్‌రావు, నవంబర్ 12, ప్రభాతవార్త

ఫోటో గ్రాఫర్ల నైపుణ్యానికి ఫోటో ఎగ్జిబిషన్‌లు ఎంతగానో దోహదపడుతాయని ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అన్నారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలో నాగులంబిక ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19, 20 తేదీలలో కేటిఆర్ కన్వెన్షన్ హాల్, ఎల్బీనగర్ హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌లను జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీతో కలిసి హజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఈనెల 18, 19, 20 తేదీలలో హైదరాబాద్ కన్వెన్షన్ హాల్ జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు అందరూ హజరై విజయవంతం చేయాలన్నారు. ఫోటోగ్రాఫర్లు నైపుణ్యాన్ని పెంచడం కోసం ఫోటో ఎక్స్పోలు అవసరమని అన్నారు. ఎక్స్పోలో నూతన టెక్నాలజీ గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. సీనియర్ ఫోటో గ్రాఫర్స్ జల్లారపు ప్రసాద్, పాలిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

# విభజన హామీలను అమలుపరిచిన మోడి గో బ్యాక్

## సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రం విభజన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన మోడి ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి మండిపడ్డారు. మోడి రాకను వ్యతిరేకిస్తూ సీపీఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో కాలేజీ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించి మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులురాలు నేదునూరి జ్యోతి మాట్లాడుతూ వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ దశాబ్ధాల నాటిదని అదేవిధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమకు కూడా మోక్షం రాలేదని గిరిజన విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న మోడి అసమర్ధ ప్రధాని అని ఏద్దేవా చేశారు. విద్యావైద్యాన్ని ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగులను నడిరోడ్డున పడివేస్తున్నా మోడికి



ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తున్న మోడి ఇప్పుడు సింగరేణిపై కన్ను పడిందని దాని కూడా ప్రైవేటు పరం చేసే దరుద్దేశంతోనే తెలంంగాణకు వస్తున్నారని దాని కూడా తిప్పి కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. మోడి రాకను నిరసిస్తున్న సీపీఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల ఎల్లేష్, మంద సదాలక్ష్మి, మోతె లింగారెడ్డి, ఎన్.రాజమౌళి, మునుగాల బిక్షపతి, కొట్టపాక రవి, పూర్ణచందర్, రాసమల్ల దీనకొరపల్లి జ్యోతి, యాస్మిన్, రాజేందర్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడండి అంటూ మోడి గో బ్యాక్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే బ్యాంక్ రక్షణ రంగం మొదలైన వాటిని ప్రైవేటు పరం చేస్తూ అలాగే తెలంగాణ రాష్ట్ర విభజన హామీలైన కాజిపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరి గిరిజన యూనివర్సిటి, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరి తదితర ఇవ్వకుండా తెలంగాణకు అన్యాయం చేసిన మోడి గో బ్యాక్ అని ఈ రోజు కార్మిక ఉద్యోగ సంఘాలు గర్జించినట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్ అన్నారు. శనివారం సిఐటియు జిల్లా ప్రధమ మహాసభ కళ్యాని ఫంక్షన్ హాల్‌లో సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు గాద ప్రభాకర్‌రెడ్డి ఎగురవేశారు. అనంతరం మహాసభల అధ్యక్ష వర్గంగా గాద ప్రభాకర్‌రెడ్డి టీ.ఉప్పలయ్య వ్యవహరించగా ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ గతంలో ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దేశ అభివృద్ధిని ముందుకు తీసుకుపోవడంలో విఫలమైందని అధికారంలోకి వస్తే విధానపరమైన నిర్ణయాలు తీసుకొని దేశ అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రభుత్వ భూములను కారుచౌకగా అమ్ముతున్నారని ఆయన విమర్శించారు. ఈ చర్యలను ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, బొట్ల చక్రపాణి, కోశాధికారి ఐలయ్య, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ రజితతో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.






# పోతన జమంతి సందర్బంగా విద్యార్థులకు భాగవత పద్యపటన పోటీలు

*వరంగల్ నవంబర్ 12ప్రభాతవార్త:*

ఏవీవీ జూనియర్ కళాశాలలో ప్రతి సంవత్సరం జరుపుకునే పోతన జయంతి సందర్బంగా పాఠశాల స్ధాయి విద్యార్థులకు భాగవత పద్య పటన పోటీలు శనివారం డా.నాగబండి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిధిగా ఆచార్య ప్రొఫెసర్ ఎస్ఎస్ ఎన్షశర్మ పాల్గొని మాట్లాడుతూ మనం పది సార్లు భాగవతం అంటే మనం భాగవతం అని వివరించారు. కళాశాల కార్యదర్శి డా.చందా విజయ్ కుమార్ గత 70 సంవత్సరాల నుండి ఈ పోటీలను నిర్విఘ్నంగా కొనసాగిస్తూ విద్యార్థులలో ఆధ్యాత్మిక భక్తిని కలిగిస్తున్నామన్నారు ఎస్ఎస్వి ఎస్ శర్మ మాట్లాడుతూ తాను బాల్యంలో చదివిన గజేంద్ర మోక్ష పద్యాలను చదివి వినిపించి గజేంద్ర మోక్ష పద్యాలను పూర్తింగా చదివిన పిల్లలకు ఐదువేల రూపాయలు బహుమనం ఇస్తానని ప్రకటించారు. పోతన భాగవత పద్యపఠన పోటీల నిర్వహన గురించి వివరిస్తూ తెలుగు అధ్యాపకులు శ్రీగందే శ్రీనివాస్ వరంగల్ నగరంలోని 56 పాఠశాలల నుండి 1800మంది విద్యార్థులు పాల్గొని ప్రహ్లద చరిత్రలోని పద్యాలను ముక్తకఠంతో చదివి వినిపించి ఏవీవీ ప్రాంగణాన్ని పునీతం చేశారన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డా. భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుగుతున్నాయని ఈ కార్యక్రమన్ని ఎల్లప్పుడూ కొనసాగిస్తామని బాల్యంలో విద్యార్థులు భక్తి జ్ఞాన వైరాగ్యాలను సపాందించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. సంజీవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫిసర్ శ్రీకొడిమాల శ్రీనివాస్‌రావు, బారిపాటి గోపి, ఎస్ సంజీవ, డా.వి.శ్రీధర్, కళాశాల పాలవర్గ సభ్యులు చందా శ్రీకాంత్, వద్దిరాజు వెంకటేశ్వరరావు, పుర ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రడులు పాల్గొన్నారు.








# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం రాజేశ్వర్‌రావుపల్లి గ్రామానికి చెందిన బొజ్జసదానందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల 2002-2003 లో చదివిన మృతుని తోటి స్నేహితులు 18వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో రామిని నాగరాజు, వైనాల రమేష్, బొజ్జ కృష్ణం రాజు, రమేష్, బాలరాజు, పప్పు రేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

*నెక్కొండ, నవంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలో వివిధ కారణాల చేత మృతిచెందిన ఈదునూరి రామమ్మ, బత్తిని పద్మమ్మ, కదురు సమ్మక్క, బుర్ర రాజశేఖర్‌ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయా కుటుంబ సభ్యులకు భరోసనిచ్చారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో నెకొ ంకడ మండల ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, అబ్దుల్ నబి, మాజీ సొఐటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు సంగాని సూరయ్య, కారింగుల సురేష్, ఈదునూరి యాకయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ బాద్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నాయకుల ముందస్తు అరెస్ట్

*వేలేరు నవంబర్ 12ప్రభాతవార్త:*



ప్రధాన ప్రమంతి నరేంద్ర మోడీ రామ గుండం పర్యటనలో భాగంగా సీపీఐ నాయకులను శనివారం వేలేరు పోలీసుల ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్బంగా సీపీఐ మండల సహయ కార్యదర్శా గడ్డమీది శంకరయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో విద్యార్థులకు, కార్మికులకు, యువకులకుతీవ్ర అనాయ్యం జరుగుతుందని అన్నారు. మోడీ పాలనలో విద్య ప్రైవేటికరణ, ప్రభుత్వరంగ సంస్ధల ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ఖాలిగా ఉన్న ఉద్యోగాలను భర్తా చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తాగా విఫలం అయిందని అన్నారు. దేశంలో నిరుద్యోగం సైతం పెరిగిపోయిందని అన్నారు. . విద్యాఉపాధి అవకాశాలు కల్పిచడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో దామెర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## సిపిఎం నాయకులు ముందస్తు అరెస్ట్

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త




సిపిఎం నాయకులను నర్సంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, సిపిఐ నాయకులు మియపురం గోవర్ధన చారి, గుంపెల్లి మునిశ్వర్, ఎంఆర్‌పిఎస్ కళ్ళేపెల్లి ప్రణయదీప్‌లను అర్ధరాత్రి నర్సంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.

## ఫోటో గ్రాఫర్ల ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం, ఫోటోటెక్ వారు ఈ నెల 18, 19, 20తేదిలలో జరుగు రాష్ట్ర ఫోటోగ్రఫి ఎక్స్పో గోడ పత్రికను నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకు మార్పు చెందుతున్న టెక్నాలజీ మెలుకువలు తెలుసుకొని ఈ వృత్తిలో రాణించాల్సిందిగా, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలకు నావంతు కృషి చేస్తానన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పదాల మురళి, ప్రధాన కార్యదర్శి మంద కార్తిక్‌గౌడ్, కోశాధికారి అడువ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు తడుగుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అండ్ మెగా గ్యాస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మిషన్ భగీరథ మెగా గ్యాస్ కంపెని అధికారులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో గల మిషన్‌భగీరథ పనులను త్వరగా పూర్తి చేసి పైప్‌లైన్ల ద్వారా ఏర్పడిన గుంతలపై సీసీ రోడ్లతో మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మెగా గ్యాస్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్నటువంటి పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ల ద్వారా ఏర్పడినటువంటి రోడ్ల మరమ్మత్తులను కూడా సంబంధిత కంపెనీ వారు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్, మిషన్ భగీరథ అధికారులు, మెగా కంపెని అధికారులు, క్లస్టర్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీని తెలంగాణకు ఎప్పుడు వచ్చిన అడ్డుకుంటాం

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త




విభజన హామీలు అమలు చేసేంతవరకు ప్రధాని నరేంద్రమోడీని తెలంగాణకు ఎప్పుడు వచ్చిన అడ్డుకుంటామని సిపిఐ పార్టి రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. శనివారం నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రంలోని రామగుండం ఎరువుల ప్యాక్టరీ రీఓపెనింగ్ రావడానికి నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నల్ల జెండాల తోటి నర్సంపేటలో అమరవీరుల స్తూపం వద్ద నుండి అంబేద్కర్ సెంగర్ వరకు మోడీ గో బ్యాక్ అంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో పరిపాలన సాగిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నింటిని కారు చౌకగా ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతూ ఈ దేశాన్ని దివాలా తీస్తున్నారని దేశ సంపదలను కొంతమందికి అనిల్ అంబానీ ముఖేష్ అంబానీ టాటా బిర్లా మహమద్ గోయింగ్క లాంటి వాళ్లకు దోచిపెడుతూ పేదవారిని మరింత పేదవాళ్లగా మార్చేందుకు నరేంద్రమోడీ ఆర్థిక విధానాలు ఉపయోగపడుతున్నాయని విభజన హామీలను అమలు చేయకుంటే రానున్న రోజుల్లో మీ పతనం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్‌జిల్లా కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, అయితే యాకుబ్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సిపిఐ నాయకులు స్వామి, యాదగిరి, వినోదు, అశోక్, సాగర్, మమత, శైలజ, అరుణ, మంజుల, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఎరువుల ఫ్యాక్టరిని ప్రారంభించడం హర్షనీయం

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



చాలా కాలంగా మూతపడిన రామగుండం ఎరువుల ప్యాక్టరిని భారత ప్రధాని నరేంద్రమోడి పునర్‌ప్రారంభించడం హర్షనీయమని బిజెపిం నాయకులు సుదగాని ప్రమోద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న రామగుండం ఎరువుల ప్యాక్టరి ప్రారంభం వల్ల తెలంగాణ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ నేపథ్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయన్నారు. రైతులకు భారతీయ జనతా పార్టీతో పాటు నరేంద్రమోడి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని దీనికి నిదర్శనమే మూతపడిన ఈ ఎరువుల ప్యాక్టరిని పునర్‌ప్రారంభించడం అన్నారు. ఈ పరిశ్రమను ప్రారంభించిన ప్రధాని జాతికి అంకితం చేయడంతో పాటు రూపాయలు 6.120 కోట్ల వ్యయంతో రైతులకు అతి తక్కువ ధరకే ఎరువులను అందించే విధంగా అందుబాటులోకి తేవడం శుభ పరిణామమన్నారు. ఈ ప్రాంత యువతకు ఐదువేలకు పైగా ఉద్యోగాలు కల్పించడం వల్ల ఈ ప్రాంత ప్రజల పక్షాన కృతజ్ఞత తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రైతులకు ఆర్వోఆర్ పట్టాల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని బోడమాణిక్యతండా గ్రామ పంచాయతిలో పలువురు రైతులకు ఆర్వోఆర్ నోటీసులను శనివారం పంపిణి చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇచ్చేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించిన విషయం తెలిసిందే. గ్రామ పరిధిలోని సెంబర్ 3 కాలనీకి చెందిన పలువురు రైతులు పోడు భూములను సాగుచేసుకుంటున్నారు. దీనిపై రెవిన్యూ అధికారులు సమగ్ర విచారణ చేయనున్నారు. ముందస్తుగా గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్ అందుకు సంబందించిన రైతులకు ఆర్వోఆర్ నోటీసులు అందించి సర్వేకు సహకరించాలని సూచించారు. అర్హులైన రైతులందరికి ప్రభుత్వం న్యాయం జరిగేలా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కే.రంజిత్, వార్డు సభ్యులు కొంగర దయమ్మ, కందికట్ల ప్రశాంత్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు శనివారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బొంత ఎల్లమ్మ అనే వృద్దురాలు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు టిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య మృతివట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపించగా స్థానిక జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, అడువ రమేష్, బొంత రాజు, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



పట్టణంలోని 19వ వార్డులో అనారోగ్యంతో మృతిచెందిన మహదేవుని సమ్మక్క కుటుంబానికి నర్సంపేట వడ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహదేవుని జగదీష్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. మహదేవుని రాజమౌళి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు, రాజకోటయ్య, గౌరవ అధ్యక్షులు గుంపెల్లి మహేశ్వర్, శాన ఉమామహేశ్వర్, పట్వారి రాజయ్య, కాపాటి నాగేందర్, రాజయ్య, మహదేవుని రాజవీరు, కిరణ్, రవిందర్, భద్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎలక్ట్రిసిటి డీఈఈ

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని బజ్జుతండా గ్రామ నివాసి ఎలక్ట్రిసిటి డీఈఈ జటోతు హర్జినాయక్ శనివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఇటీవల హన్మకొండ జిల్లా నుండి వరంగల్ జిల్లాకు బదిలీ అయి, అదనంగా మహబూబాబాద్ జిల్లాలో విధులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.



## పది జిల్లాల ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలి

### ఎన్‌హెచ్ఆర్సీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగుళ్ల భద్రయ్య

*ములుగు టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త*

నేడు జరిగే జాతీయ మానవ హక్కుల మండలి వరంగల్ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఆర్సీ పది జిల్లాల ప్రతినిధులతో హన్మకొండ లోని గంగా గార్డెన్‌లో వరంగల్ ప్రాంతీయ సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా తెలంగాణ హై కోర్టు ఏజీపీలు గౌతమ్ కుమార్, రాము, సామాజికవేత్త సదానంద రెడ్డి, ప్రత్యేక ఆహ్వాని తులుగా బార్ కౌన్సిల్ ప్రతినిధులు, న్యాయవాదులు, ప్రొఫె సర్లు, జర్నలిస్టులు, మీడియా ప్రముఖులు, కవులు, రచయితలు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, ఆర్టీఐ ఆక్టివిస్టులు, ఎన్‌హెచ్ ఆర్సీ రాష్ట్ర అనుబంధాల సంఘాల బాధ్యులు, ఆయా జిల్లాల సంస్థ బాధ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయారంగాల ప్రతినిధులు, పాల్గొనే ఈ సమావేశంలో ఎన్‌హెచ్ఆర్సీ విధి విధానాలపై సుదీర్ఘ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పిలుపునిచ్చారు.

## కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేత

*ములుగు టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 14 మంది గీత కార్మికులకు నూతన సభ్యత్వ గుర్తింపు కార్డులను ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌ల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ అర్హులైన ప్రతి గీత కార్మికుడు గుర్తింపు కార్డులు కలిగి వుండాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో నూతనంగా తాటి చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులకు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. కార్డు ఉంటేనే ప్రభుత్వ తదితర పథకాలకు అర్హులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్ర జనార్ధన్, పులి (పతంజలి) ప్రకాశ్ గౌడ్, జక్కు రాజు, బుర్ర వేణు, జక్కు నరసయ్య, గుర్రం నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేకి

*ములుగు, నవంబర్ 12, ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేకి అని, రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పున: ప్రారంభం పేరుతో రావడం బూటకమని నరేంద్ర గో బ్యాక్ అని ములుగులో వామపక్షాల నాయకులు శనివారం నినాదాలు చేశారు. ములుగు ఎస్సై హరీష్ వామపక్ష నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అమ్జద్ పాషాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మికులు, కర్షకుల పట్ల ప్రధానమంత్రి మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఏకంగా 700 మంది రైతులను పొట్టన పెట్టుకొని కార్మికులు సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రైల్వే, బ్యాంకులు ప్రతి లాభాలు నడిచే సంస్థలను అంబానీ, ఆదానీలకు అప్పజెప్పి నష్టలు చేస్తున్నాడని తెలిపారు. అరెస్టు అయిన నాయకులలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎల్ న్యూడెమొక్రసీ నాయులు ముత్యాల రాజు, ఎండీ. గఫూర్, గుండెబోయిన రవి గౌడ్, కొర్రరాజు, మాడ అశోక్ ఉన్నారు.



## జడ్పీ చైర్మన్ కోలుకోవాలని యాదాద్రిలో పూజలు

*ములుగు, నవంబర్ 12, ప్రభాతవార్త :*

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ త్వరగా కోలుకోవాలని యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, తెరాస సీనియర్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, రైతు బంధు ములుగు జిల్లా కమిటీ సభ్యుల కూరేళ్ల రామాచారిలు కార్తీకమాస శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని ఆయన పేరున వేద పండితులతో అర్చన చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా పలిమెల గ్రామంలో శాంతియుతంగా ప్రచారం నిర్వహిస్తుండగా బిజెపి గుండాలు రాళ్లతో దాడి చేసి గాయపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కర్ణాకర్, పాపయ్యపల్లి ఉపసర్పంచ్ జానపట్ల సంపత్, వార్డు మెంబర్స్ గాజుల సాంబయ్య, కాసర్ల సాంబయ్య, బాను, దివ్య, స్వామి నాయక్, మేకల ప్రకాశం భాగ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాసాల భద్రయ్య, తెరాస సీనియర్ నాయకులు బోడ రాములు, సబ్బని రాంచందర్, లావుడే సమ్మయ్య, మల్లెల కొమురయ్య, మాలోతు రమేష్, గాజుల రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెండో విడత ' దళిత బంధు ' లో జర్నలిస్టులకు అవకాశం కల్పించండి

### జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శివ

*ఏటూరు నాగారం, నవంబర్ 12, ప్రభాతవార్త:*

రెండో విడత ' దళిత బంధు ' లో జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు గంపల శివ అన్నారు. శనివారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ జర్నలిస్టు ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గంపల శివ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత ప్రవేశ పెట్టే దళిత బంధు పథకం దళిత జర్నలిస్టులకు వర్తింపజేయాలని కోరారు. చాలీ చాలని వేతనాలతో జీవిస్తున్నామని, ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే కాకుండా, ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులకు చేర్చడంలో జర్న లిస్టులు కీలక పాత్ర పోషి స్తున్నారని అన్నారు. జూన్‌లో జరిగిన దళిత జర్నలిస్టుల శిక్షణా తరగ తులకు ముఖ్య అతిధిగా వచ్చిన ఎస్.సి సంక్షే మశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దళిత బంధు ఇచ్చే విషయం ప్రభుత్వం పరిశీ లిస్తుందని చెప్పడం జరిగిందని అన్నారు. రెండవ విడత దళిత బంధు పథకంలో దళిత జర్న లిస్టులకు ప్రభుత్వం ప్రాధా న్యత ఇచ్చి అదుకోవాలని కోరారు.






## రామప్పలో విజ్ఞానం, వినోదం పంచుతున్న ఊడల మర్రి

*వెంకటాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రసిద్ధి గాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ని ఉద్యానవనంలోని ఊడల మర్రి చెట్టు పర్యాటకులకు,



విద్యార్థీనీ విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని పంచుతుంది. గార్డెన్ ఆవరణలో ఉన్న ఊడల మర్రి చెట్టుకు అనేక ఊడలు కిందికి వేలాడు తుండగా రామప్ప కు విహార యాత్రకు వచ్చే విద్యార్థులకు ఉపాధ్యాయులు మర్రి చెట్టు గురించి, వాటికి ఉన్న ఊడల గురించి వివరించారు. మర్రి చెట్టుకు ఊడలు ఎందుకు ఉంటాయి, వాటి ఉపయోగాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించి వారిలో విజ్ఞానాన్ని పెంచుతున్నారు. అలాగే గార్డెన్‌లో ఉన్న వివిధ రకాల పూల మొక్కలను చూపించి వాటి గురించి వివరిస్తున్నారు.

## ఏజిపికి ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

*ములుగు, నవంబర్ 12, ప్రభాతవార్త :*

ములుగు కోర్టు ఏజిపిగా విధులు నిర్వహిస్తున్న బండారుపల్లి గ్రామానికి చెందిన బాలుగు చంద్రయ్య చేసిన సేవలను గుర్తించి జస్టిస్ నందికొండ నర్సింగరావు భూపాలపల్లి జిల్లా కోర్టు అడిషనల్ ఏజిపిగా స్పెషల్ కేసులలో నియమించడం జరిగింది. దీనితో గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఇండ్ల సుజాత రాజు ఆధ్వర్యంలో ఏజిపిని శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బరిగెల పల్లి సర్పంచ్ గరిగె లత నర్సింగారావు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి నవంబరు12 ప్రభాతవార్త :*

టీపీసీసీ సభ్యురాలు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిరా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్, మాజీ జడ్పీటీసీ లింగాలజగదీశ్ చందర్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదెరమేష్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, జిల్లానాయకులు మేకల నరేందర్, మండలపార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు కొమురెల్లి, మండలపార్టీ అధికార ప్రతినిధి జీడికంటి రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి కొలిపాక మల్లేశ్, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్‌మియా, పేర్నె రవి, తోటకూరి రమేష్ పాల్గొన్నారు.



# పిల్లల్లో నూమోనియా

# వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఎన్ఎంలు, ఆశాలు అప్రమత్తంగా ఉండాలి

### తల్లిదండ్రులు నూమోనియాపై అవగాహన కలిగి ఉండాలి

### ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య

**వెంకటాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త :**

వెంకటాపూర్, ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ నుమోనియా డే సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో వచ్చే నూమోనియా జబ్బుపై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే ఇండియా ద్వారా లభించిన సమాచారం మేరకు గణాంకాల రిపోర్టు ప్రకారం ఐదు సంవత్సరాల లోపు పిల్లలు మరణాలు 1000 జననాలకు 32 గా ఉందని, దీనిని 1000 జననాలకు 23 కు తగ్గించాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు నూమోనియా వ్యాధితో చనిపోతున్నారని, ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూమోనియా వ్యాధితో ప్రతి వెయ్యి మందిలో ముగ్గురు మరణిస్తున్నారని తెలిపారు. దీనిని అరికట్టుటకై పిల్లలను శ్వాస వ్యాధితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని గుర్తించి వెంటనే చికిత్స జరిపించాలని ఆయన సూచించారు. దీని కోసం ఏఎన్ఎంలు, ఆశాలు గృహ సందర్శన నిర్వహించి గుర్తించాలని తెలిపారు. దీనికై లైన్ డిపార్ట్‌మెంట్ అందరూ ఐసిడిఎస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అందరూ సహకారం అందించాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు టీకాల కార్యక్రమంలో నూమోనియా టీకా పిసివి పిల్లలకు ఆరు వారాలకు మొదటి డోసు, 14 వారాలకు రెండో డోసు, 9 నెలలకు మూడవ డోసు తప్పని సరిగా వేయించాలని తెలిపారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైన వారిని గుర్తించి దగ్గరలోని జిల్లాలో నుమోనియా సెంటర్లు అయినా జిల్లా ఆసుపత్రి ములుగు కాని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరునాగారంకు గాని పంపించాలని ఆదేశించారు. ఐదు సంవత్సరాలలో పిల ్లల్లో అధికంగా ఆరోగ్య సమస్య నూమోనియాతో ఎదురవుతుందని దానిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆశాలు గృహ సందర్శన చేసినప్పుడు చిన్న పిల్లలను శ్వాసకోశ వ్యాధులు ఉన్న పిల్లలను గుర్తించాలని వారిని దగ్గరలోని రఫెరల్ సెంటర్‌కు తరలించాలని పేర్కొన్నారు. సమావేశం అనంతరం వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన సమావేశంలో ములుగు డిప్యూటి డిఎర్‌హెచ్ఓ డా. విపిన్, ఏటూరునాగారం డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డా. క్రాంతి కుమార్, డా. భవ్య, వెంకటాపూర్, ములుగు వైద్య సిబ్బంది, డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీలో వీదిలైట్లు మాయం..?

**చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన వీధి దీపాలు మాయమైన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రతి గ్రామం, గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాల్లో వాడవాడన గ్రామపంచాయతీలు వీధి దీపాలు ఏర్పాటు చేస్తుంటాయి. అందులో భాగంగానే చెన్నారావుపేట గ్రామంలో సైతం గ్రామ పంచాయతీ గత బతుకమ్మ, దసరా వేడుకలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున వీధి దీపాలను సమకూర్చింది. అట్టి నిర్వాహణ గ్రామపంచాయతీలపైన్నే చేస్తుంటాయి. కాగా ఇటీవలే గ్రామ పంచాయతీలకు సంబందం లేకుండానే కేంద్రం ద్వారా నేరుగా గ్రామాల్లో దీపాల ఏర్పాటు చేపట్టారు. ఇందులో భాగంగానే మండలంలోని పలు గ్రామాల్లో సంబందిత యంత్రాంగం నూతన వీది దీపాలను ఏర్పాటు చేసి గతంలో ఉన్నటువంటి వాటిని తొలగించారు. వాటిని ఆయా గ్రామపంచాయతీలు భద్రపరచాల్సి ఉంటుంది.

### సుమారు 20 వీది దీపాలు మాయం....

కాగా చెన్నారావుపేట గ్రామంలో భద్రపరిచిన సుమారు 20 వీది దీపాలు మాయమైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నేరుగా గ్రామపంచాయతీ సిబ్బంది అధికార పార్టీ నాయకుడి వాహనంలో వేసినట్లు తెలుస్తుంది. వీటి విలువ సుమారు 40వేలకు పైగా ఉందంటున్నారు. గ్రామపంచాయతీలో భద్రపరిచిన వీది దీపాలు కనిపించకపోవడం పట్ల స్థానికులతో పాటు వార్డు సభ్యులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రికార్డులో నమోదు చేసి ముందస్తు సమాచారంతో పరికరాలను టెండర్ వేయాల్సి ఉండగా ఇలా వీది దీపాలు గుట్టు చప్పుడుగా చేరవేయడం పట్ల స్థానిక వార్డు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపేలా కోరుతామని వారు పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై ప్రభాతవార్త గ్రామ సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారు స్పందించలేక పోయారు.

## హనుమకొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వతి పరిషత్తు చేపట్టిన తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్య, బృహత్ గ్రంథాల ప్రచురణ పరంపరలో రూపొందించిన హనుమకొండ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ మందిరిలో జరిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ డా.ఎం.సుధీర్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తరతరాల సంస్కృతిక సంపదను సేకరించి బృహద్ గ్రంధాలుగా వెలువరిస్తున్న సారస్వత పరిషత్‌ను అభినందించారు. తెలంగాణ గొప్పతనాన్ని గురించి అక్షర సంపదను ముందు తరాలకు అందించేందుకు ఈ గ్రంథాలు ఉపయోగపడుతాయని తెలిపారు. పరిశోధకులు, కవులు, రచయితలు, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధిపై గ్రంధాలు రచించాలని తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని రచనల రూపంలో వెలువరించాలని సుధీర్‌కుమార్ సూచించారు. సారస్వత పరిషత్ అద్యక్షులు ఆచారి ఎల్లురి శివారెడ్డి, అధ్యక్షోపన్యాసం చేస్తూ సరస్వత, పరిషత్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఈ ప్రాజెక్టులో ఇప్పటి వరకు ఏడు జిల్లాల సమగ్ర స్వరూప గ్రంధాలు ఆవిష్కృతమయ్యాయని, సిద్దిపేట, ఆదిలాబాద్, మంచిర్యాల గ్రంధాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి రచించిన పరిశోధనాత్మక గ్రంధం ఆంధ్రుల సాంఘీక చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ గ్రంధాలు వివరిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య బన్న ఐలయ్య ప్రసంగిస్తూ తెలుగు దీపం కొడిగట్టి పోతున్న కాలంలో వెలసిన నాటి ఆంధ్ర సరస్వత పరిషత్, నేటి తెలంగాణ సారస్తవత పరిషత్తు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసార్హమైనవని, భాషకు ప్రాధాన్యం తగ్గిపోతున్న ఈ కాలంలో సాహిత్యాభిమానులు సారస్వత పరిషత్తు కృషి అసరమని తెలిపారు. ప్రముఖ సాహితీ వేత్త గన్నమరాజు, గిరిజా మనోహర్‌బాబు, ప్రసంగిస్తూ పరిషత్తుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే.చెన్నయ్య, స్వాగతోపన్యాసం చేస్తూ హనుమకొండ సమగ్ర స్వరూపం గ్రంథం వెలవటానికి దోహనం చేసిన కోర్ కమిటీ సభ్యులకు, వ్యాసకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ పాల్గొన్న ఈ సభను కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎన్వి.ఎస్‌చారి నిర్వహించారు.



# క్రిప్టో కరెన్సి వ్యవహారంపై పోలీసుల ఆరా...!

**చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**

వివిదాస్పద సంచలనానికి కేంద్ర బిందువు అయిన ఆన్‌లైన్ క్రిప్టో కరెన్సి వ్యవహారంపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. బిట్ కాయిన్ పేరుతో క్రిప్టో కరెన్సీ సంస్థల్లో చేరడం వల్ల అధిక లాభాలు వస్తాయని కొంత మంది మధ్య దళారులు అదే పనిగా ప్రచారం కొనసాగించారు. ఇందులో పెట్టుబడి పెడితే తక్కువ వ్యవధిలోనే లక్షలాది రూపాయలు సమకూరుతాయని చెప్పడంతో ఆకర్షితులైన కొంత మంది వ్యక్తులు ఈ యొక్క సంస్థలోకి ప్రవేశించారు. ఒక్కో వ్యక్తి రూపాయలు ఒకలక్ష 70వేలు జమ చేసి తమ యొక్క సభ్యత్వాన్ని పొందుపరుచుకున్నారు. ఇదే అదనుగా భావించిన సదరు దళారీ ఏజెంట్లు సుమారు రెండేళ్లుగా మండలంలో విచ్చలవిడిగా సభ్యులను సేకరించుకున్నారు. దీనికి సంబందించిన ఎలాంటి కార్యాలయాలు కాని ఆనవాళ్లు కాని దరిదాపుల్లో లేకపోగా కేవలం ప్రచార సాధనాలు అంతర్జాలంలో ఉండటం పట్ల కొంత మంది సందేహ పడ్డారు. అయినప్పటికి దళారులు చెప్పే మాయమాటలతో మండలంలోని ఎక్కువ మంది వ్యక్తులు ఈ యొక్క వ్యవహారంలో మునిగిపోయారు. ఈ తతంగంపై గత కొన్ని రోజులుగా నర్సంపేట ప్రాంతంలో ప్రకంపణలు వస్తున్నాయి. నర్సంపేట కేంద్రంగా ఈ వ్యవహారాన్ని కొంత మంది వ్యక్తులు నడిపినట్లు ఇటీవలే వెలుగు చూశాయి. దీనిపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ ఇందుకు సంబందించిన వ్యవహారాన్ని కూపీ లాగేందుకు ఆరా తీస్తున్నట్లు సమాచారం. పలువురు వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడి ఇందుకు కావాల్సిన ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఈ వ్యవహారానికి సంబందించి అసలు దోషులు బయటకు వస్తే ఎంతో మంది వ్యక్తులకు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇదే విషయంపై ప్రభాతవార్త స్థానిక ఎస్ఐని సంప్రదించగా వివరాలు సేకరించడం నిజమే అన్నారు.

# విద్యార్థులను స్కౌట్‌లో చేర్పించాలి

### సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు



**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

సేవ చేయటం అదృష్టంగా భావించి, ప్రతి విద్యార్థిని స్కౌట్‌లో చేర్పించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో 8 ఇంక్లయిన్ కాలనీ కమ్యూనిటి హాల్‌లో శనివారం కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ శిక్షణ కోర్సుల ముగింపు కార్యక్రమంకు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధిగా జీఎం శ్రీనివాసరావు హాజరై కోర్సులను ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గోలేటి, మందమర్రి, భూపాలపల్లి, మందమర్రి, కొత్తగూడెంకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ పాల్గోన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన స్కౌట్స్‌కు బహుమతులను జీఎం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మన దేశంలో కేవలం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌కు మాత్రమే రాష్ట్రపతి అవార్డు తీసుకునే అవకాశం లభించటం మనందరికి గర్వకారణమన్నారు. ఇలాంటి గొప్ప అవకాశం ఎంతో కష్టపడితే కాని వస్తుందని, ప్రతి ఒక్కరు నిజాయితితో క్రమశిక్షణతో మంచి అలవాట్లు, విద్యబుద్దులను కలిగి ఉండి చెడు వ్యసనాలు దూరంగా ఉంటే పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధిస్తామని అన్నారు. విద్యాబుద్దులను కొనసాగిస్తూ ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులు అలాగే దేశానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, ట్రైనర్ డి సంజీవరావు, ఆనంద్, శక్తిపవార్ పోద్దార్ తదితరులు పాల్గోన్నారు.

## జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయమే తొలిమెట్టు

### జవహర్‌నగర్‌లో లీడ్ గ్రంథాలయం

### నిస్వార్థ పరుడు కాసుల రవికుమార్

### ములుగు ఎమ్మెల్యే సీతక్క

**వెంకటాపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ లీడ్ గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన లీడ్ చిల్డ్రన్స్ లైబ్రరీని ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనిగరపు రమ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలను తగ్గించడానికి, అభివృద్ధి చెందడానికి జ్ఞానమే ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. డబ్బు సాంపాదనే ధ్యేయంగా జీవిస్తున్న ఈ రోజుల్లో తన వేతనంలో 33 శాతం సమాజసేవకై కేటాయిస్తూ తన ఇంట్లో గ్రంథాలయాన్ని మరియు వివిధ గ్రామాల్లో గ్రంథాలయాలను ప్రారంభించిన కాసుల రవి కుమార్ ఉపాధ్యాయుడిగా, సామాజికవేత్తగా, రచయితగా ఎందరికో ఆదర్శప్రాయుడని ఆమె తెలిపారు. సర్పంచ్ శనిగరపు రమ రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు కాసుల రవి కుమార్ మాట్లాడుతూ పేదరికంపై యుద్ధానికి చదువే ఆయుధం అనే నినాదంతో గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటుకై కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాసుల రవి కుమార్‌ను ఎమ్మెల్యే సీతక్క, సర్పంచ్ మరియు గ్రామస్థులు కాసుల రవికుమార్, శాభారాణి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ఈక లక్ష్మీనారాయణ, జక్కుల వెంకటస్వామి, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు, మంత్రిపై ఐటీ, ఈడీ దాడులను ఖండిస్తున్నాం

వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణులు... వద్దిరాజు రవిచంద్ర యువజన విభాగం సభ్యులు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్రంలోని మున్నూరు కాపులను ఏకం చేసి మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ విజయంలో పదివేల ఓట్లపైన ప్రభావితం చూపిన బీజేపి నేత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మంత్రి గంగుల కమలాకర్ వీరిపై కక్షపూరితంగా బీజేపి నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ధర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని ఈడీ, ఐటీ దాడులు చేయించడాన్ని నిరసిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం పోచమ్మమైదాన్ జంక్షన్‌లో పెద్ద ఎత్తున బీసీ సంఘాలు, యువజన సంఘాలు రాస్తారోకో మానవహారం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అండగా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఆదుకునే మనసున్న నాయకులు వద్దిరాజు రవిచంద్రపై ఇటువంటి దాడులు చేయడం హేయమైన చర్యగా భావిస్తూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ధర్యాప్తు సంస్థలపై వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. రాష్ట్రంలో బీసీ నేతగా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని అంచలంచెలుగా ఎదుగుతున్న వద్దిరాజు రవిచంద్ర పై ఇలాంటి దాడులు చేస్తూ, భయపెట్టాలని భావించే ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పడానికి బీసీ ఓటర్లమైన మేము సిద్ధంగా ఉన్నామని, ఇకనైనా ఈ దాడులను నిలిపివేసి నిరుపేద కుటుంబాల జీవనం, ఉపాధిని కొల్లగొడుతున్న కార్పోరేట్ సంస్థలకు కొమ్ముగాయకుండా బీసీలతో పెట్టుకుంటే పతనం తప్పదని హెచ్చరిస్తూ వద్దిరాజు రవిచంద్రకు పూర్తి మద్ధతుగా నిలుస్తామని, మా సంపూర్ణ సహకారం వారికి ఎల్లపుడూ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు నాయి బ్రాహ్మణ పరపతి సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్; కార్యదర్శి కొత్తగట్టు కృష్ణ, యాదగిరి వెంకట్, జై గౌడ సంఘం నాయకురాలు బొల్లికొండ విజయలక్ష్మి రవిచంద్ర యువసేన సభ్యులు వీణవంక కిరణ్‌కుమార్, జన్ను నాగరాజ్; సందీప్, నగేష్, సుధీర్, హరీష్, శివ రాజేందర్ సతీష్ రాజు శ్యాంసుందర్ వెంకటప్పయ్య మధు కృష్ణ శ్యాం ప్రసాద్, శ్రీకాంత్ పృధ్వీ వినయ్ వెంకటేశ్వర్లు శ్రవణ్ భిక్షపతి రాజ్‌కుమార్, లక్ష్మణ్ గణేష్, గోపి, సాయి కృష్ణ కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ నాయకుల ముందస్తు అరెస్టు



**భీమదేవరపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

మండల సీపీఐ నాయకులు ముందస్తు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో సీపీఐ నాయకులు ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రం రాకను అడ్డగిస్తామని హెచ్చరించడంతో సీపీఐ నాయకులు ముందస్తు అరెస్టు చేశారు. మండల సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆదర్శ్ శ్రీనివాస్ అరెస్టయిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం హామీలు అయిన బయ్యారం గనులు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు ఇప్పటివరకు నెరవేర్చక తెలంగాణ అభివృద్ధి పనులు మరిచిన మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు అడ్డుకునే ముందు సీపీఐ నాయకులు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచాల రమాదేవి కొంగల రామచంద్రా రెడ్డి గొర్ర బాబు మంచాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి కృషి

**తొర్రూరు/పెద్దవంగర, నవంబర్ 12, ప్రభాతవార్త**

దళితబంధు ద్వారా దళితుల వ్యక్తిగత అభివృద్దికి కృషిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణా ప్రభుత్వమని రాష్ట్ర పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు, పెద్దవంగర మండల కే ంద్రాలలో దళితబంధు లబ్దిదారుల ఎంపికపై సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో శనివారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడతల వారీగా గ్రామాల ఎంపిక ప్రక్రియ నిర్వహించి త్వరగా యూనిట్లు మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన లబ్దిదారులను గ్రామాల్లోనే అక్కడి దళిత సంఘాల నాయకులతో మాట్లాడి ఎంపిక చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు ప్రత్యేక క్యాటగిరిలో అందజేస్తామని, లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని కోరారు.దళితుల అభివృద్ధి చెందడానికి ప్రవేశపెట్టిన దళితబంధు రాష్ట్రంలో ఉద్యమం తరహాలో కొనసాగుతున్నదన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 1500 కుటుంబాలకు దళితబంధు పథకం అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో దళితబంధు కొరకు ప్రతి సంవత్సరం రూ.25వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం జరుగుతున్నదన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులకు చేతి వృత్తులు, కుట్టు మిషన్లు పని నేర్చుకునేందుకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు మిషిన్లు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేశ్వరి, జెడ్పీటీసీలు శ్రీనివాస్, జ్యోతిర్మయి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్యశర్మ, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు నెహ్రూ, డిపిఓ సాయిబాబాతో పాటు ఇంకా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కార్పోరేటర్ చొరవతో మంచినీటి పైపుల పనులు ప్రారంభం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌కార్పోరేటర్ సురేష్‌కుమార్ జోషి చొరవతో డివిజన్‌లోని టీచర్స్ కాలనీలో కార్పోరేషన్ జనరల్ ఫండ్ నిధులతో మంజూరు చేయించి మంచినీటి పైప్‌లైన్ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్ సురేష్‌కుమార్ జోషి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో త్రాగునీటి సమస్య ఉండకూడదని, మంచినీటి సమస్యల వల్ల స్థానిక మహిళలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే సుదుద్దేశంతో నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పోరేటర్ రామ తేజస్వీని శిరీష్, 13వ డివిజన్ ముఖ్య నాయకులు, స్థానిక పెద్దలు, మహిళా నాయకురాలు, బల్దియా వర్క్‌ఇన్స్పెక్టర్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**పోచమ్మమైదాన్, నవంబర్ 12, ప్రభాతవార్త**

రాష్ట్రంలో సుమారు 9500 కోట్లతో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాల శంకుస్థాపనలకై తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చిన అనంతరం బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బేగంపేట విమానాశ్రయంలో ఢిల్లీకి తిరిగి ప్రయాణం అవుతున్న ప్రధానికి ఆత్మీయ వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఎల్కతుర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని దామెర ఎల్కతుర్తి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగిందని మండల టీఆర్ఎస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ గ్రామ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంబిర్ సత్యవతికి రూ. 60 వేలు, బేతి అశోక్ రూ. 60వేలు, కొప్పెర కుమారస్వామికి రూ. 20వేలు, సంఘ రమేష్ మామ రాజయ్యకు రూ.60వేల చొప్పున మొత్తం రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రంలో లబ్ధిదారునికి రిలీఫ్ ఫండ్ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కడారి రాజు సర్పంచ్ నిరంజన్ రెడ్డి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి ఎంపీటీసీ రజిని వెంకన్న ఉప సర్పంచ్ కడారి భిక్షపతి యాదవ సంఘం, అధ్యక్షులు రోడ్డ లింగయ్య ఎడ్ల మహేందర్ రెడ్డి వారాల బాపురెడ్డి వార్డు మెంబర్ పోడేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుల ఆధ్వర్యలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



**ఎల్కతుర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండంలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులను నిరసిస్తూ సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేశారు. నరేంద్ర మోడీ రాకను వ్యతిరేఖిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జరిగింది 2014, 2019 రెండోసారి అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నర సంవత్సర కాలంలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ఉల్లంఘనతోపాటు తెలంగాణలో విభజన హామీల భాగంగా తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణలో గిరిజన విఫలమైన విషయాన్ని గుర్తుచేస్తూ వారు మాట్లాడుతూ విద్యుత్ సవరణ వ్యతిరేఖిస్తూ పెద్దపల్లి జిల్లా రామగుండంలో జరుగు ఎఫ్‌సీఐ ఫ్యాక్టరీని జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా నరేంద్ర మోడీ తెలంగాణకు అన్యాయం చేస్తున్నాడని బొమ్మ దహనం చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాములు సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు జిల్లా సంఘ సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్ తండ మొండయ్య ఆరేపల్లి చంద్రమౌళి గడ్డం రాజనర్సు కంచర్ల సదానందం సూర మొగిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చారి కుటుంబాన్ని పరామర్శించిన తూర్పు ఎమ్మెల్యే

**పోచమ్మమైదాన్, నవంబర్ 12, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 24వ డివిజన్‌కు చెందిన ఓదెల జగదీశ్వర చారి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. శనివారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటానని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఆకుతోట రామతేజస్విని శిరీష్, గందె కల్పన నవీన్, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అనాథ శవానికి అంతిమ దహన సంస్కారాలు

### - మానవత్వాన్ని చాటుకున్న సామాజిక కార్యకర్తలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అన్నీ తామై ఒక అనాథ శవానికి అంతిమ దహనసంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు మన జనగామ జిల్లాకేంద్రానికి చెందిన



సామాజిక కార్యకర్తలు... వివరాలు ఇలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలకేంద్రంలోని ఒక హోటల్‌లో పనిచేస్తూ మానసికవృద్ధి చెందని తన కుమారుడితో కలిసి గజ్జి దత్తు(66) అనే వృద్ధుడు జీవనోపాధితో కాలంగడుపుతున్నాడు. అనారోగ్య కారణాలతో జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో కొన్నిరోజులుగా చికిత్సపొందుతూ గజ్జి దత్తు మరణించడంతో నిస్సహాయస్థితిలో ఉన్న కుమారుడు అతనికి ఎవరూ లేకపోవడంతో జరిగిన విషయం తెలుసుకున్న జిల్లాకు చెందిన మల్లిగారి రాజుతో సామాజిక కార్యకర్తలు బిజ్జాల నవీన్, గండినాగరాజు, దురుశెట్టి రాకేష్‌లు ఆంబులెన్స్‌ను అందించి ముందుండి పాడెమోసి సాంప్రదాయ పద్ధతుల మధ్య దత్తు కుమారుడితో దహన సంస్కారాలు నిర్వహించారు. దహనసంస్కారాలు నిర్వహించేందుకుముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్న మల్లిగారి రాజు తదితరులను ప్రజలు అభినందించారు.

# రాష్ట్రస్థాయి సెమినార్‌ను జయప్రదం చేయండి

*లింగాలఘణపురం, నవంబరు12 ప్రభాతవార్త :*

పేదలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న గ్రామీణ ఉపాధిహామీ చట్టం, అది ఎదుర్కొంటున్న సవాళ్లపై నవంబరు 15వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సెమినార్‌ను జయప్రదం చేయాలని శనివారం లింగాలఘణపురం మండలకేంద్రంలో సంఘం మండల కార్యదర్శి మబ్బు వెంకటేశ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ చట్టానికి కేటాయింపులు తగ్గించి కొత్త కొత్త నిబంధనలు చేర్చడంవల్ల క్రమంగా పేదలకు దూరం చేయాలనే దుర్బుద్ధి కలిగి ఉందని విమర్శించారు. గత నాలుగునెలలుగా పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదని, మెటీరియల్ కాంపోనెంట్ పెంచడం వల్ల కూలీలకు ఈ పనిలో రాబడి తగ్గిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు కనీస వేతనాల చట్టప్రకారం అన్నిరాష్ట్రాలలో రోజుకూలీ రూ.600 అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేరళలో దినకూలీ రూ.600సాధ్యమైనప్పుడు మనరాష్ట్రంలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. సెమినార్‌కు కేరళ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జైబి.రాజేష్, తెలంగాణ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారని, ఈ సెమినార్‌ను జయప్రదం చేయడానికి అందరు కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మబ్బు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

### - తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం మోడీకి ఇష్టంలేదు

### - రాష్ట్రంలో బీజేపీనాయకులు చవటదద్దమ్మలు

### - ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*

పలురాష్ట్రాలలోని గవర్నర్లు బీజేపీ ప్రభుత్వానికి తాబేదారులుగా, కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి ఆరోపించారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాటాడారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తున్నాడంటే రాష్ట్రంలో ఉత్సాహభరితంగా స్వాగతం పలకాలి. కానీ గత ఎనిమిదేళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రజలు మోడీ రాకను బహిష్కరించారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉన్నాయా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర సమస్యలపై మోడీకి పలుమార్లు వినతిపత్రాలు ఇస్తే ఏ ఒక్క సమస్యకూడా తీర్చలేదన్నారు. రాష్ట్రాల విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి పెద్దమొత్తంలో ఆర్థికసాయం చేసి పోలవరం ప్రాజెక్టును జాతీయహోదా కల్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు, పాలమూరు ఎత్తిపోతలకుజాతీయ హోదా ఎందుకు కల్పించడం లేదని మండిపడ్డారు. కేంద్రం మెడలువంచి రాష్ట్రానికి ములుగులో గిరిజన యూనివర్శిటీ, కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ తీసుకరాలేని బీజేపీ నాయకులు చవటదద్దమ్మలన్నారు. దమ్ముంటే ఈ మూడింటిని తెలంగాణకు తీసుకరావాలని సవాల్ విసిరారు. మోడీకి లొంగని వారిపై ఐటీదాడులు, ఈడీదాడులు చేయించి కేసులు పెట్టడం జరుగుతుందని, మోడీ పంచన చేరిన వారికి కేసులు ఎత్తివేసే నీచపు సంస్కృతికి దిగజారుతున్న బీజేపీ ప్రభుత్వం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 45మంది లబ్ధిదారులకు 20లక్షల 59వేల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కడియం శ్రీహరి అందచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడినడ, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులు అనుమాల మల్లేశం, సర్పంచ్ గాదె చంద్రయ్య, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, ఎడ్ల వెంకటస్వామి, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడినడ, బూర్ల శంకర్, నీలగట్టయ్య, ఎలమకంటి నాగరాజు, రాజేష్‌నాయక్, కోతిరాములు, ఐలోని సుధాకర్ పాల్గొన్నారు.



# సమాజానికి మోడీ క్షమాపణ చెప్పాలి

### -మోడీ గోబ్యాక్ నిరసనలు..

*జనగామ టౌన్, నవంబరు12 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీ గోబ్యాక్ అని పలు ప్రధాన కూడళ్లలో నల్లజెండాలు ఎగురవేసి నిరసన తెలిపారు. శనివారం సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి, ఏఐటీయుసీ, హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో సంజయ్‌నగర్ చమన్, హమాలీ భవనం జిల్లా పార్టీకార్యాలయం, నెహ్రూపార్కు, అంబేద్కర్‌నగర్ వరకు నిరసన తెలుపుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విడుదల చేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపల్లి జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలోపేర్కొన్న హామీలను అమలు చేయకుండా రాజ్యాంగసంస్థలైన సీబీఐ, ఈడీ, ఎలక్షన్ కమిషన్ తదితర వాటిని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వాలను కూల్చివేయడం, ప్రభుత్వ రంగాలను సింగరేణి, బ్యాంక్‌లు, ఎల్‌ఐసీ,బీఎస్‌ఎన్‌ఎల్ తదితర వాటిని చౌకగా అమ్ముతూ దేశాన్ని దివాలు తీస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తెలంగాణలో మళ్లీ అడుగుపెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిసాయన్న, సొప్పరి సోమయ్య, మోతెశ్రీశైలం, గుర్రం మధు, దర్శనం వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

తెలంగాణ ప్రజలకు మోడీ క్షమాపణ చెప్పిన తరువాతనే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తిసోమయ్య అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలో సీపీఎం ఆధ్వరనయంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ధర్నా నిర్వహించి నల్లబ్యాడ్జీలతోనిరసన తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను ఫెడరల్ వ్యవస్థనునిర్వీర్య పరిచే విధానాలను వెనక్కి తీసుకోవాలని విమర్శించారు. కార్యక్రమంలో కాట సుధాకర్, వెంకన్న, లక్ష్మీ, రజిత, భాసనకర్, లక్ష్మీనర్సయ్య, సాయిలు, రాజమ్మ, పరశురాములు, రాజు పాల్గొన్నారు.



# రైతులు మధ్యదళారులను ఆశ్రయించవద్దు

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్నివసతులు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. శనివారం మండలంలోని పామునూరు గ్రామంలో అలాగే డివిజన్‌కేంద్రంలోని ఐకేపీ మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే రైతులు మధ్య దళారులు, మిల్లర్ల చేతులలో మోసపోవద్దనే సంకల్పంతో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధాన్యాన్ని కొనమని చేతులు ఎత్తివేయడం జరిగిందని, రాష్ట్రానికి 3వేల కోట్ల నష్టం వాటిల్లినా కూడా సీఎం కేసీఆర్ రైతుపండించిన పంటకు క్వింటాకు ఏ1గ్రేడ్‌కు రూ.2060, కామన్‌గ్రేడ్‌కు రూ.2040మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ వనయవసాయ క్షేత్రం వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసుకుని 17శాతం లోపు ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. కాంట చేసినధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని 41కిలోకంటే ఒక్కకిలో కూడా ఎక్కువ తూకం వేయరాదని నిర్వాహకులకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య ధాన్యం బస్తాను మోసి రైతు అవతారమెత్తారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ కోతి రేణుక రాములు, తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడినడ, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్ల చందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఏఈవోలు ప్రతిభ, రేష్మ, ఏపీఎం కవిత రైతులు పాల్గొన్నారు.



# సుధాకర్ మృతి తీరని లోటు..

## -ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

చిట్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని నైన్‌పాక గ్రామ టిఆర్‌శ్రీస్ సీనీయర్ నాయకుడు, నాపాక ఆలయ కమిటీ డైరెక్టర్ చిన్నాల సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంటకరమణా రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సుధాకర్ పార్థీవ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. సుధాకర్ అకాల మరణం చెందడం తనను దిగ్ర్భాంతికి గురి చేసిందని అన్నారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ రాంబాబు, ఎంపిటీసీ కట్టెకోళ్ల రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజు, నాయకులు తొట్ల లక్ష్మీ ఐలయ్య, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

## -సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ

చిట్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త



బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మండలంలోని నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి అన్నారు. గ్రామంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కోశోర బాలికలకు ఏఎల్ఎంటిడి వ్యాక్సిన్‌ను, కోడి గ్రుడ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రమాంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగర్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, శారధ, రమ, ఆయాలు పద్మ, శారధ, రాజమ్మ, ఆశా వర్కర్లు కమల, రమ, ఏఎన్ఎం జయలత, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్ (వి) గ్రామానికి చెందిన మంచాల రాజేశ్వరి, ఆకునూరి అంకుస్, వెలిశాల గ్రామానికి చెందిన పురుషోత్తం పెద్దంపల్లి గ్రామానికి చెందిన నాగపూరి బుదేవి పంగిడిపల్లి గ్రామానికి చెందిన లకుం లావణ్య సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సమ్మయ్య బండపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి పలువురు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందడం జరిగింది, కాగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జెడ్పిచైర్ పర్సన్ గండ్ర జ్యోతి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, ఎంపిటీసి సభ్యులు వజ్ర సారయ్య, సర్పంచులు కొలిపాక రాజయ్య, నామని రాజేందర్, చిట్యాల వసంత సారయ్య, చింతలపల్లి విజయస్వామి రావు, అడగాని లత రామారావు, శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు మారం లింగారెడ్డి, ఎండి అప్జల్ శాస్త్రాల రాజు, ఎండి అక్రమ్, నానవేణి కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# రాజు మృతికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

## -సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

టేకుమట్ల, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బల పాడు మోడల్ స్కూల్‌లో వంట మనిషిగా పని చేస్తున్న జరువుల రాజు ఆత్మహత్యకు కారుకులైన వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత ఉన్నతాధికారులను కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట ఎస్సీ ఎస్టీల పైన దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యల పరంపర కొనసాగుతూనే ఉందని, అనేక చోట్ల అగ్రవర్ణాలు దురంకారంతో ఎస్సీ ఎస్టీల పైన అధిపత్యం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో వంట మనిషిగా పని చేస్తున్న రాజు అనే వ్యక్తిని ప్రిన్సిపాల్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు కులం పేరుతో దూషించడం వల్ల మనోవేదనకు గురై క్రిమిసంహారకం మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, రాజ్యాంగం ప్రకారం ఎస్సీ ఎస్టీల రక్షణకై ఎన్ని చట్టాలు చేసిన అగ్రవర్ణాల వ్యక్తులు చట్టాలను లెక్క చేయకుండా దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని, రోజు రోజుకు ఎస్సీ ఎస్టీలకు రక్షణ కరువైందని ఆయన అన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రాజు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వం ద్వారా కోటి రూపాయల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని సంబంధిత ఉన్న అధికారు లను సిపిఐ ఎంఎల్ లిపరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. రాజు కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని మల్లేష్ అన్నారు.

# యాసంగి సాగునీరు అందేనా..!?

## -నత్త నడకన చెక్ డ్యామ్ నిర్మాణం పనులు..

## -అధికారుల పర్యవేక్షణ లోపం....రైతులకు శాపం.

చిట్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని నవాబుపేట గ్రామ శివారు. పోతుగల్లు సమీప చలివాకులు వద్ద నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ నిర్మాణం పనులు నత్త నడకన సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనుల్లో ఎలాంటి పురోగతి లేదని రైతులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఆయకట్టు రైతులకు యాసంగికైనా సాగు నీరు అందే పరిస్థితులు లేవని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే ప్రభుత్వం రైతాంగినికి సాగు నీరు అందించుందుకు అందుబాటులో ఉన్న వాగులపై చెక్ డ్యాములను నిర్మించి ఆయకట్టు రైతులకు సాగు నీటిని అందించాలని సంకల్పించింది. ఈ నేథ్యంలోనే చిట్యాల మండలంలోని నవాబుపేట, మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు కోరికిశాల ఆయకట్టులోని సుమారు వెయ్యి ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు చెక్ డ్యామును నీటి పారుదల ఆయకట్టు శాఖ నుండి మంజూరు చేసి. రూ 5.9 కోట్ల నిధులను కేటాయించింది. టెండర్‌లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగించారు. ఏప్రిల్ 25న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా శుంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. గుత్తేదారు పనులు ప్రారంభించి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికి పనుల్లో పురోగతి లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తే దారు ఇష్టారాజ్యాంగా పనులు చేస్తున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఎంతో కాలంగా సాగు నీటికోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులకు ఈ ఏడాది అందే పరిస్థితులు లేవని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, పనులను నిత్యం పర్యవేక్షించి త్వరితగతిని పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమై సంబంధిత శాఖ అదికారులను వివరణ కోసం వెతికించగా అందుబాటులోకి రాలేదు.



# వల్లెంకుంట టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

మల్హర్‌రావు, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంటలో టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ ఆధ్వర్యంలో మహిళా విభాగం వల్లెంకుంట గ్రామ కమిటీనీ మంథని నియోజకరవ్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వల్లెంకుంట అధ్యక్షురాలుగా నీలారపు శ్యామల, ఉపాధ్యక్షురాలుగా కాశిపేట సమ్మక్క, బోడ లస్మక్క, ప్రధాన కారదర్శిగా శనిగరం రాజేశ్వరి, చకినాల సుబద్ర, కోశాధికారిగా వేల్పుల రాజ్యలక్ష్మి, శ్రీకళ, సంయుక్త కార్యదర్శులుగా సుదాటి లావణ్య. ప్రచార కార్యదర్శిగా మారుపాక సాలమ్మ, కార్యవర్గ సభ్యులుగా బాధ్రపు తిరుమల, నార జయ, వేముల వనిత, మొగిలి లత, మంథని కొండమ్మ, సరోజన, సుమలత, శోభ, ఎల్లమ్మ ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మండడల మహిళా కార్యవర్గ సభ్యులు అడుప శారధ, ఉపసర్పంచ్ వేముల పర్వతాలు, గ్రామ అధ్యక్షులు వేల్పుల లచ్చయ్య, నాయకులు బాధ్రపు సమ్మయ్య, ఎడ్ల సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి

టేకుమట్ల, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన లకుం లావణ్య (30) ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు లావణ్య తన భర్త దేవేందర్ వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం తమ చేనులోకి వెళ్లడం జరిగిందన్నారు. చేనులో ఉన్న బావి చుట్టూ ఉన్న గడ్డి కోస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందడం జరిగిందన్నారు. కాగా మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. మృతురాలు భర్త దేవేందర్, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవపంచనామ అనంతరం శవాన్ని పోస్టుమార్టంకి తరలించినట్లు ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించాలి

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*




పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగాలంటే పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ దనసరి శ్రీరాం అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్ధులకు పారిశుద్ధ్య, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాం మాట్లాడుతూ విద్యార్ధులకు నాణ్యత ప్రమాణాలు కలిగిన ఆహార పదార్ధాలను అందజేయాలని, కూరగాయల వంటకు ఉపయోగించే సామాగ్రిని కొనుగోలు చేయాలని, వంట పాత్రలను శుభ్రంగా కడగాలని సూచించారు. వెలుతురు వచ్చినటువంటి వంటగదిని వినియోగించాలని, క్రిమికీటకాలు ఎలుకలు, బొద్దింకటు, బల్లులు రాకుండా చూసుకోవాలని కోరారు. విధిగా పిల్లలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ కోమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, వెంకటమ్మ, ఇంచార్జీ డిప్యూటి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ అనుబంధ సంఘాల నాయకులు అరెస్ట్

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి మోది పర్యటనకు అడ్డుకుంటారనే కారణంతో సీపీఐ అనుబంధ సంఘాలకు చెందిన నాయకులను శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొతుకు ప్రవీణ్, ఏఐఎఫ్‌వై జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేల్ల జోసప్‌లను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నలుగురి కోసం 40 కోట్ల మంది ప్రయోజనాలను తాకట్టుపెట్టారని అన్నారు. సింగరేణి, విద్యార్ధి, కార్మిక, కర్షక, మహిళలకు సంబందించిన అనేక సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## మృత కుటుంబానికి పరామర్శ

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన గుర్రం సమ్మయ్యగౌడ్ కుటుంబాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పరామర్శించారు. గ్రామ టిఆర్ఎస్ కమిటీ మాజీ అధ్యక్షుడు గుర్రం సమ్మయ్య తండ్రీ మల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందల లావణ్యసాగర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, నాయకులు పినిగాని నర్సయ్య, బండి శ్రీనివాస్, పింగిలి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి 327 జిల్లా అధ్యక్షులుగా సదయ్య

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐఎన్‌టియుసి 327 సంఘం అధ్యక్షులుగా కట్ల సదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలో జరిగిన సమావేశంకు ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ ఎన్‌పిడిసిఎల్ అధ్యక్షుడు పి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ తులసి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య గౌడ్ ముఖ్య అతిధులుగా హాజరు కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడుగా కట్ల సదయ్య, జిల్లా కార్యదర్శిగా నిమ్మల మల్లేశం, ములుగు జిల్లా అధ్యక్షులుగా రాంచందర్, కార్యదర్శిగా ఉదయభాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*



ప్రజలు ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి కోరారు. భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ రమరమేష్ అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి ప్రజా రవాణలో 90 ఏళ్లుగా సేవలను అందిస్తుందని, ఈ రూట్‌లో నడిచే బస్‌కు కిలో మీటరుకు రూ. 50 ఖర్చు వసు _న్నప్పటికి కేవలం రూ. 30 ఆదాయం మాత్రమే వస్తుందని అన్నారు. ఐనప్పటికి ప్రజల సౌకర్యం కోసం బస్ సర్వీస్‌ను నడపటం జరుగుతుందని వెల్లడించారు. ఆర్టీసి బస్‌లో సురక్షిత ప్రయాణం చేయాలని, ఇతర వాహనాలలో ఎక్కకుండా ప్రజలు ప్రయాణం సాగించాలన్నారు. ఆర్టీసి వికలాంగులకు, విద్యార్ధులకు ఉచిత బస్ పాస్‌లను అందిస్తుందని, ఎలాంటి అడ్వాన్స్ లేకుండా వివాహాది శుభకార్యాలకు అతి తక్కువ ధరకు బస్‌లను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సిఆర్‌సీ చంద్రమౌళి, ఉపసర్పంచ్ సదానందం, రవీందర్, శ్రీనివాస్, మదు పాల్గొన్నారు.

## మోడీ రాక పట్ల సీఐటియు నిరసన

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*

తెలంగాణలోని రామగుండం పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రికి సిఐటియు ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్ట్ కార్మికులు నిరసన కార్యక్రమంను చేపట్టి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటియు బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు అప్పగించుటకు నిర్ణయం తీసుకున్నందున ప్రధాని రాకను నిరసిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ప్రవేటీకరణ విధానంను విచ్చల విడిగా అమలు చేస్తున్నందున ఉద్యోగ, కార్మిక వర్గ ఉద్యోగ భద్రతకు ముప్పువాటిల్లుతుందని అన్నారు. నాయకులు సంపత్‌రెడ్డి, శ్రీను, రాజయ్య, లచ్చయ్య, బిక్షపతి, భాస్కర్ పాల్గొన్నారు.



## కార్మిక ద్రోహి నరేంద్రమోడి గో బ్యాక్

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*




కార్మిక వర్గం 100 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిన కార్మిక ద్రోహి నరేంద్రమోడి అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ డిప్యూటి సెక్రరటి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం రామగుండం పర్యటనకు వస్తున్న నరేంద్రమోడి రాకను నిరసిస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను అదాని, అంబాని వంటి పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మటం జరుగుతుందని, దీంతో పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారుతుందని అన్నారు. రైతుల నడ్డివిరిచే విధంగా నల్లచట్టాలను తీసుకువచ్చినందున దేశంలో 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటి లాంటి అనేక విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. లాభాల్లో ఉన్న ఎల్‌ఐసి, సింగరేణి, ఎయిర్‌లైన్స్, విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పగించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీలు ఎం విజేందర్, జి శ్రీనివాస్, పూరేల్ల శ్రీనివాస్, జి తిరుపతి, మేక సిద్దయ్య, కార్యదర్శులు మాటేటీ శ్రీనివాస్, కరీముల్లా, దోర్నాల తిరుపతి పాల్గొన్నారు.

## ఓసీపీ2 వలన అనేక సమస్యలు

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 2 వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీపీలో అధిక సామార్ధ్యంతో పేల్చినప్పుడు ఏర్పడే రసాయనిక దుర్వాసన వలన అనేక మందికి ప్రాణాంతకమైన శ్వాసకోశ వ్యాదులు సంబవిస్తున్నాయని అన్నారు. బాంబు బ్లాస్టింగ్ వలన సమీపంలోని ఇండ్లు బీటలు వారుతున్నాయని, దుమ్ము దూళి వ్యాపించి వాయు కాలుష్యం ఏర్పడుతుందని, సమీప ఇండ్లకు బొగ్గుతో కూడిన పెళ్లలు వచ్చి పడుతున్నాయని అన్నారు. గతంలో ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకురావటం జరిగిందని, ఈ క్రమంలో సామార్ధ్యం తగ్గించి బ్లాస్టింగ్ చేస్తామని సింగరేణి సంస్థ ఇచ్చిన మాటలు అమలు కావటం లేదని వాపోయారు. తక్షణమే చర్యలు చేపట్టని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.

## విభజన హామీలు అమలు చేయని మోడీ గో బ్యాక్

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

*కురవి, నవంబర్ 12, ప్రభాతవార్త:*

పార్లమెంటు సాక్షిగా విభజన చట్టంలోని హామీలను నెరవేర్చని ప్రధాని తెలంగాణలో పర్యటించటం సిగ్గు చేటని, అందుకే మోడీ గో బ్యాక్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని దేవస్థాన సెంటర్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 8 సం॥ల నుండి అధికారంలో ఉన్న బిజెపి విభజన చట్టంలో ఉన్న హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలను అమలు చేయకుండా తెలంగాణలో అడుగు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలనుఅమలు పర్చాలని సిపిఐ నాయకులు డిమాండు చేశారు. అదేవిధంగా టీఆర్ఎస్వి, ఎస్ఎఫ్ఐ, పిడియస్యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ణం రాజన్న, శ్రీనివాస్ గౌడ్, నెల్లూరి నాగేశ్వరరావు, బుర్రా సమ్మయ్య, కన్నెం వెంకన్న, నాగేశ్వరరావు, కె. వెంకన్న, టి. రమేష్, బి. వెంకన్న, వీరేందర్, గంధసిరి జ్యోతిబసు, మధు, దీపక్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- దివ్యాగుంల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా**

*కురవి, నవంబర్ 12, ప్రభాతవార్త:*

దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని దివ్యాగుంల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా డిమాండు చేశారు. శనివారం మండలంలోని నూదనపల్లి నీలం అశోక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధులాగా దివ్యాంగుల బంధు ప్రకటించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన డబుల్ బెడ్ రూం ఇళ్లు, రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు, ఉపాధి ఉద్యోగావకాశాలతో పాటు రాజకీ యాలలో కూడా దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్పీఆర్డీ మండలాధ్యక్షురాలు రడం గౌరమ్మ, యాకయ్య, షేక్ పాషా, బైరి వీరన్న, ఉప్పలయ్య, ఎల్లయ్య, లింగయ్య, వెంకన్న, కవిత, రామచంద్రు, నీలం అశోక్, పాల్గొన్నారు.



## రైతులకు లబ్ధి చేకూర్చేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ సిహెచ్ యాదగిరి రెడ్డి**

*మరిపెడ, నవంబర్ 12, ప్రభాతవార్త:*

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ఉండేందుకే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యంలో మట్టి పెడ్డలు, తేమ లేకుండా చూడాలన్నారు. చిన్న సన్నకారు రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బోడ వీరాసింగ్, సీఈవో బి. నరేష్, ఎల్లయ్య, వెంకన్న, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సంపదను తాకట్టు పెడుతున్న బిజెపి ప్రభుత్వం

**- మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ, ఏఐటియుసి నల్లజెండాలతో నిరసన**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 12, ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. శనివారం ప్రధాని నరేంద్ర మోడీ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ జాతికి అంకితం చేయడం మోసపూరిత చర్యలేనని మోడీ గో బ్యాక్ అంటూ జిల్లా కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్లజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషం పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, ఫాతిమా, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, రమేష్, యాకమ్మ, శంకర్, భాగ్యమ్మ, ప్రసాద్, పద్మ, అలీమా, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.




## కూరగాయల వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, నవంబర్ 12, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు, కూరగాయల మార్కెట్ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాత్కాలికంగా గాంధీ పార్కు ప్రాంగణంలో ఏరాన్పటుచేసిన కూరగాయల మార్కెట్ వ్యాపారుల కోసం ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటుచేస్తున్నామని అందుకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సూదగాని మురళి, పట్టణ సిఐ సతీష్, కూరగాయల వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## క్రీడా మైదానం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, నవంబర్ 12, ప్రభాతవార్త:*

క్రీడాకారులకు ఉపయోగంగా ఉండే విధంగా క్రీడా మైదానాన్ని త్వరిత గతిన పూర్తి చేసి క్రీడా కారులకు అందించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మా అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులు, వివిధ రంగాలలో స్థిరపడిన వారికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం, వార్డు కౌన్సిలర్ బాలు నాయక్, పాల్గొన్నారు.



## రంగవల్లి అశయ సాదనకై ఉద్యమిద్దాం

*బయ్యారం నవబంరు 12ప్రభాతవార్త:*

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరతరం పోరాడిన రంగవల్లిపై పోలీసు నిర్బందం పెరగటంతో ప్రజలకోసం పనిచెయ్యడం కోసం అజ్ఞాత జీవితం కొనసాగించిన రంగవల్లిని పోలీసులు కాల్చిచంపారని నిత్యం విద్యార్థుల సమస్యలపైన అదేవిదంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరులైన రంగవల్లి అశయాలను మనం తీసుకుని పోవాల్సిన బాద్యత మనపై ఉందని పిడిఎస్‌యు జిల్లాకన్వీనర్ బానోత్ దేవేందర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ముస్తాఫా నగర్‌లో జరిగిన వర్ధంతి సభలో అయన మాట్లాడుతూ రంగవల్లి విద్యార్ధి ఉద్యమాలతో పాటు సాంస్కృతిక ఉద్యమానికి,బాల్యావివాహలకు,సారావ్యతిరేక ఉద్యమాలను నడిపించిందని,ములుగు ప్రాంతంలో పోలీసులు రంగవల్లిని కాల్చిచంపారని తెలిపారు.ప్రజలకోసం తన నిండు ప్రాణాలను ఇచ్చిన రంగవల్లి అశయాల సాదనలో ముందుకు సాగుతామనిఅన్నారు. ఈ వర్ధతి సభలో మణికంఠ,దిలీప్,గణేష్,వీరన్న ,అఖిల్ ,విష్ణు,హరీష్,చెర్రి ,బన్నీ.జైపాల్ జగన్ తదితరులు ఉన్నారు.



## ధరఖాస్తుల గడువు పొడిగింపు

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఓపెన్ స్కూళ్లలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు డా॥ మహ్మద్ అబ్దుల్ హై శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 21 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అందుకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొని ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి సమాచారం కోసం జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి మందుల శ్రీరాములు, చరవాణిని సంప్రదించాలని కోరారు.

## జిల్లా మహాసభను జయప్రధం చేయండి : ఏఐటియుసీ

*నెల్లికుదురు,నవంబర్ 12,ప్రభాతవార్త*

ఈ నెల 23న డివిజన్ కేంద్రం తొ ర్రూరులో నిర్వహించే ఏఐటియుసీ జిల్లా మహాసభను జయప్రధం చేయాలని ఏఐటియుసీ జిల్లా ప్రధాన




కార్యదర్శి బి అజయ సారధిరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మండల ప్రథమ మహాసభను మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బైస స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.50సంవత్సరాలు పైబడిన కార్మీకులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని,కార్మీకులకు రుణాలు అందించాలన్నారు.కార్మీక సమస్యలపై తొర్రూరులో నిర్వహించే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ నెల 27,28,29 తేదిల్లో యాదాద్రీ రాష్ట్ర మహసభలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు నవీన్,వరిపెల్లి వెంకన్న,పెరుగు కుమార్,రవి,చిర్ర సత్యనారాయణ,చిర్ర వెంకన్న,చిర్ర లక్ష్మినర్సమ్మ,సలీం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గోబ్యాక్ అంటూ నిరసనలు : సిపిఎం

*నెల్లికుదురు,నవంబర్ 12,ప్రభాతవార్త*

మోడీ గోబ్యాక్ అంటూ మండలంలోని మునిగలవీడులో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం



మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ప్రభుత్వ రంగసంస్దలను పరిశ్రమలను ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఆస్తినంతా దేశంలో ఉండబడిన బడా పారిశ్రామిక వేత్తలు అదాని,అంబానిలకు కోట్ల రూపాయల ఆస్తులను అప్పగిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు.రోజురోజుకు పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి తెలంగాణ ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్యం సత్యనారాయణ,ఎండి యాకుబ్,మచ్చ వెంకన్న, రసీదు,కిష్టయ్య,బుఖ్య బీలు,పుల్లయ్య,వెంకటయ్య,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలి

*చిన్నగూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ త్వరగా కోలుకోవాలని మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే జననేత నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో హాయిగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యాకన్న, నాయకులు బీసు మల్లేశం, కొమురెల్లి, అంబరీష, గంగరాజు, సత్యం, మల్లయ్య, జోసెఫ్, సుధాకర్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేచే రూ.5లక్షల చెక్కు అందచేత

*నెల్లికుదురు,నవంబర్ 12,ప్రభాతవార్త*

మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం శ్రీరాములు



ఇటీవల విద్యుత్ ప్రమాధంలో మృతి చెందడంతో,జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా శనివారం రూ.5లక్షల విలువైన ప్రభుత్వ ఎక్సు గ్రేషియా చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ రాంమోహన్‌రెడ్డి,ముప్పారం సర్పంచ్ చీకటి ప్రవీణ్,ఎంపిటీసి కదిరే జగన్,పెద్దతండ సర్పంచ్ రాజు,గంగాధర్,గ్రామ తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన హోమం

*జఫర్‌గడ్, నవంబరు12 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని వేల్పూర్గొండ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవం



పురస్కరించుకుని ఆలయంలో సుదర్శన హోమాన్ని వేదపండితులు మంత్రోచ్చారణల మధ్యఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం సుప్రభాత సేవాకాలం, పారాయణ నామాలు, మూర్తికుంభస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజపాట ఆదివాసములు, అనంతరం సుదర్శన నరసింహ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా జఫర్‌గడ్ గ్రామంలో పురవీధుల గుండా హనుమత్ వాహనంపై లక్ష్మీనరసింహస్వామిని ఘనంగా ఊరేగించారు. కార్యక్రమానికి జఫర్‌గడ్ మండల ప్రజలే కాకుండా వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపను పొందారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, వెంకన్నచార్యులు పాల్గొన్నారు.

## ముందస్తుగా టీఆర్ఎస్వీ, వాపమక్షనాయకుల అరెస్టు

*జనగామ టౌన్, నవంబరు12 ప్రభాతవార్త :*

ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటన సందర్భంగా ముందస్తుగా జనగామ పోలీసులు టీఆర్ఎస్వీ, ఎస్ఎఫ్ఐ, టీజీవీపీ, సీపీఎం,సీపీఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి జనగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా అరెస్టు అయిన వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటన ఏ ముఖంపెట్టుకుని తెలంగాణకు వస్తున్నారని నిరసన కార్యక్రమం చేపడితే పోలీసులు అరెస్టు చేశారన్నారు. అరెస్టు అయినవారిలో టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నీల అశోక్‌యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సందీప్, టీజీవీపీ నాయకులు తుంగ కౌశిక్, వామపక్ష నేతలు తదితరులు ఉన్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*



పీసీసీ సభ్యురాలు కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిరా జన్మదినం పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యకర్తలు కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్‌చందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, జిల్లానాయకులు మంచాల ఎల్లయ్య, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల నాయకులు సింగపురం నాగయ్య, వెంకటయ్య, నారగోని పద్మ, మహేందర్‌గౌడ్, మార్క శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నది సీఎం లక్ష్యం - ఎమ్మెల్యే రాజయ్య

*జఫర్‌గడ్, నవంబరు12 ప్రభాతవార్త :*

రైతులందరిని రాజుచేయాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని తీగారం, కూనూరు, రఘునాథపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోయినా, తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందువరసలో రాష్ట్రాన్ని ఉంచడం జరిగిందని, రైతులందరికి దేశంలో ప్రవేశపెట్టడం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబిశ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్ జి.రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, తెరాస నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు బొమ్మినేని శ్రీదేవిపెద్దిరెడినడ, ఇల్లందుల కుమార్, మహిళ మండల కార్యదర్శి భాగ్యమ్మ, ఏపీఎం సురేందరన, సీసీనరసింగం, సహదేవ్ పాల్గొన్నారు.



# బాబా గుడిలో వార్షికోత్సవ వేడుక

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీషిరిడి సాయిబాబా గుడిలో శనివారం ద్వాదశ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడి నిర్మాణం, అందులో



సాయినాథుని విగ్రహ ప్రతిష్ట జరిగి 11 సంవత్సరాలు ముగిసి 12వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు బాబా విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. అభిషేక కార్యక్రమం అనంతరం సాయిబాబా విశిష్ఠ దర్శనం, మధ్యాహ్న హారతి ఇచ్చారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు సాయినామ స్మరణతో వేడుకను వీక్షించారు. హారతి అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో సాయిట్రస్ట్ ప్రతినిధులతో పాటు పలువురు సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీకి వ్యతిరేకం కాదు

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగ అవసరాల నిమిత్తం మండలంలోని గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, ఈ సందర్భంగా జరుగుతున్న అవినీతిపై మాత్రమే ప్రశ్నిస్తున్నామని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ అన్నారు. ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీలో చోటు చేసుకున్న అవినీతిని నిరసిస్తూ శనివారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎన్టీవిఎస్, టిఎన్ఎస్ఎస్ఎఫ్ ల ఆధ్వర్యంలో వినతిప త్రం అందజేసారు. ఈ సందర్భంగా రామన్ననాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ సర్టిఫికెట్లకు జారీ చేసేందుకు డబ్బులు దండుకున్న వ్యవహారంపై విచారణ జరిపి భాధ్యులైన వారిపై చర య్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అవినీతిపై తాము ఆందోళన చేస్తుంటే ఏజెన్సీ సర్టిఫికెట్లు పొందిన వారిని తహసిల్దార్ ఉసిగొలిపి నిరసన తెలిపే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పలువురు



# లోక్అదాలత్ ద్వారా రూ.45లక్షల రుణ విముక్తి

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్ కార్యక్రమం ద్వారా తమ బ్యాంకు సంబంధించి 170 రకాల రుణాలకు సంబంధించి రూ.45



లక్షల రుణ విముక్తి పొందారని గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సిలాల్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా నిరర్థకంగా ఉన్న స్వయం సహాయక సంఘాల రుణాలు, ఇతరత్రా రుణాలు మొత్తం కలిపి రుణవిముక్తి పొందినట్లు తెలిపారు. ధీర్ఘకాలిక రుణ విముక్తి బకాయిల రుణ గ్రహీతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన లోక్ అదాలత్‌లో బ్యాంకు సిబ్బంది గాదె సాగర్, నవీన్‌కుమార్, రాజేష్, మల్లేష్, నర్సయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు సర్వేను పరిశీలించిన ఆర్డీఓ

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలో కొనసాగుతున్న పోడు భూముల సర్వే తీరును మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య శనివారం పరిశీలించారు. తొలుత అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించి సర్వే మ్యాపింగ్ వివరాల కంప్యూటీకరణను పరిశీలించారు. అనంతరం మండలంలోని వెంగంపేట గ్రామంలో జరుగుతున్న సర్వేను అటవీ అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వేకు సంబంధించి అధికారులకు, ఎఫ్ఆర్సీ సభ్యులకు, రైతులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎఫ్ఆర్వో సురేష్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త*

మండలంలోని చెరువు ముందు తండా గ్రామపంచాయితీలోని దొరవారి వేంపల్లి గ్రామానికి చెందిన ఈసం మేఘన ఎంబీబీఎస్ సాధించినందుకు ఖమ్మం పట్టణానికి చెందిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్లయ్య రూ.30000 ఆర్థిక సహాయం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏనుగు వెంకటేశ్వర్లు,పాపారావు,రాంమోహన్‌రావు పాల్గొన్నారు.






# గిరిజన జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

వివిధ ప్రింట్, ఎలాక్ట్రానిక్ మీడియా సంస్థలలో పని చేస్తున్న గిరిజన



జర్నలిస్టుల సంక్షేమం కొరకు తమ సంఘం కృషి చేస్తుందని టిడబ్ల్యుజెయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి, లక్ష్మణ్‌నాయక్‌లు అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటిలో మండలానికి చెందిన వారికి కూడా భాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లా కార ్యదర్శిగా మట్టెవాడకు చెందిన పూనెం సుధాకర్, ప్రచార కార్యదర్శిగా మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన బోడ రాజులను ఏకగ్రీవంగా ఎను ్నకున్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధి కొరకు వారి సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు.

# కల్ప స్మగ్లింగ్‌కోసం వచ్చిన 6 ద్వీచక్రవాహనాలు పట్టివేత

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త*

మండలంలోని రాంపుర్ అడవిలోని ములుగు సమీప అడవి మార్గం పాంమడుగు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా కల్ప స్మగ్లింగ్ చేసేందుకు 6 ద్వీచక్ర వాహనాలు ఫారెస్టు అధికారుల వినికిడి విని అక్కడే శనివారం ఉదయం వదిలి పెట్టిపోయారని,ఫారెస్టు సెక్షన్ అధికారి లక్‌పతి తెలిపారు.వాటిని కొత్తగూడ రేంజి కార్యాలయంకు ట్రాక్టర్‌లో తరలించడం జరిగటిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ డి తేజ్యు,బేస్‌క్యాంప్ సిబ్బంది పుల్లయ్య,చందులాల్,నితిన్,మోహన్,సురేష్ ఉన్నారు.

# అవినీతి చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి : సంక్షేమ పరిషత్

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త*

అవినీతి చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భాస్కర్,మోకాళ్ళ సుధీర్‌లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా 2008 డీఎస్‌సి లో 179 ఉపాధ్యాయు ఉద్యోగులకు అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 3(తేది10/1/2010) ప్రకారం జనవరి 26,1950లో భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 342 క్లాస్‌వన్ ఆధారంగా షెడ్యూల్డ్ ట్రైబల్‌గా గుర్తించినటువంటి ఏజెన్సీప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన అభ్యర్థులతో ఏజెన్సీ నియామకాలు జరుపాలని నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.అట్టి 179 ఉపాధ్యాయ ఖాళీలకు కాను 232 మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారు.ఇందులో కొంతమంది నకిలి ఏజెన్సీ అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారని గౌరవ హైకోర్టును ఆశ్రయించగా అట్టి నకిలి ఏజెన్సీ అభ్యర్థులను తొలగించాలని కోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని అన్నారు.కోర్టు ఆర్డర్ ప్రకారం అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ బొజ్జ ఆదేశానుసారం డీఎల్ఎస్‌సి ద్వారా పలు దఫాలుగా విచారణ జరిపించగా అప్పటి తహశీల్ధార్లు,ఆర్డీవో మరియు ఐటీడిఏ డిప్యూటీ డైరెక్టర్లచేత జిల్లా స్తాయిలో అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రేటరి చేత సెక్రటేరియట్‌లో తేది 11,8,2012 మరియు 12,8,2012 నాడు హియరింగ్ నిర్వహించి 100 మంది నకిలీ ఏజెన్సీ అభ్యర్థులుగా గుర్తించి వారి సర్టీఫికెట్లను తొలగించడం జరిగిందని అన్నారు.ఆ తరువాత జూన్ 21,2012 రోజున 70 శాతం బిఈడి జన్యూన్ అభ్యర్థులకు కౌన్సీలింగ్ నిర్వహించి ఉద్యోగ నియామకం చేపట్టి కౌన్సీలింగ్ నిలిపివేయడం జరిగందని అన్నారు.మిగిలిన 30 శాతం ఉపాధ్యాయు పోస్టులను డీఈడి అభ్యర్థులకు కేటాయిస్తూ బ్యాక్‌లాగ్ చేస్తూ కౌన్సిలింగ్ నిలిపివేయడం జరిగిందని,ఆ తరువాత కొంత మంది బీఈడి అభ్యర్థులకు 30 శాతం పోస్టులకు అవకాశం కల్పించాలని గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆశ్రయించగా 10 సంవత్సరాల తరువాత తేది 29,9 2022 నాడు మిగిలి పోయిన బీఈడి అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించి 30 శాతం ఉపాధ్యాయ పోస్టులను ఇవ్వాలని తుది తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు.కావున మిగిలి పోయిన 20 మంది జన్యూన్ అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఉద్యోగ నియమాకం చేపట్టాలి కాని అప్పటి ఉన్నత అధికారులైన ప్రిన్సిపాల్ సెక్రెటరీ మరియు జిల్లా కలెక్టర్ 100 నకిలీ ఏజెన్సీ అభ్యర్థులను తొలగిస్తూ ఉత్తర్వేలను బేఖాతర్ చేస్తూ తేది 21.6,2012 నాడు కౌంన్సిలింగ్ జగేనాటికి ఎలాంటి కోర్టు పెండింగ్ లేని అభ్యర్థులకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొంతమంది రెవెన్యూ మరియు ఐటీడిఏ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రీ వెరిఫికేషన్ పెట్టి జన్యూన్ చేసి 22,6,2022 నాడు 100 మంది నకిలీ ఏజెన్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగందని తెలిపారు.అంతటితో ఆగకుండా మరల 8 మందికి 22,10 2022 తారీఖున మళ్లీ హీయరింగ్ నిర్వహించి జన్యూన్ చేసి ఉద్యోగ నియామకం చేపట్టాలని చూస్తున్నారని అన్నారు.చట్ట విరుద్ధంగా ఇచ్చిన 14 మంది నకిలీ ఏజెన్సీ అభ్యర్థులను ఉద్యోగాల నుండి తొలగించాలని,8 మంది నకిలీ ఏజెన్సీ అభ్యర్థులకు రీ వెరీఫికేషన్ రద్దుచేయాలని హెచ్చరించారు.కార్యక్రమంలో కల్తి వీరస్వామి,మెకాళ్ళ రామారావు,తోలెం రామస్వామి,పెండకట్ల లక్ష్మినర్సయ్య,పెనుక మనోజ్, సనప మనోజ్‌కుమార్,మద్దెల శివకుమార్,ఇర్ప సాయికిరణ్,పుల్సం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే తెలంగాణ సర్కారు ధ్యేయం



**రాయపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, రాయపర్తి పిఎసిఎస్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అహర్నిషలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అందుకే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 24గంటల కరెంటు ఉచితంగా ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలిత రాష్ట్రాలలో అమలవుతున్నాయో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. వడ్లుకొనడం చేతకాని బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నగిట్టు బాటు ధరలు పొందాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అదేవిధంగా దళితబందుపై వివిధ గ్రామాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ అశ్విని తానాజి వకడే, అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ, డీఆర్‌డీవోపిడీ సంపత్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహచార్యులు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి బిల్ల రాధిక, ఐత రామ్‌చందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుబంధు, రైతు భీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, 24గంటల కరెంటు దేశానికే ఆదర్శం

## సీఎం కేసిఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

## పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్ర ఎర్రబెల్లి దయాకర్‌రావు

# చేయని పనులకు బిల్లులపై సంతకం పెట్టమంటూ వేధింపులు

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఉపసర్పంచ్



**దంతాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

ప్రజలు ఎంతో నమ్మకంతో గత సర్పంచ్ ఎన్నికలలో గెలిపిస్తే మాజీ సర్పంచ్‌తో పాటు ప్రస్తుత సర్పంచ్ చేయని పనులకు బిల్లులపై సంతకాలు పెట్టకాలని అర్ధరాత్రి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఉపసర్పంచ్ డొనికెన స్వాతి వెంకన్న దంపతులు తెలిపారు. శనివారం రాత్రి మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మిడతపల్లి వెంకటయ్య ఇంటి ముందు ఉపసర్పంచ్ దంపతులు ధర్నాకు దిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రస్తుత సర్పంచ్ నెహ్రూనాయక్, మాజీ సర్పంచ్ మండల స్థాయి అధికార పార్టీ నాయకుని అనుచరుడిగా నా మాట వినకపోతే వేధింపులు తప్పవని సర్పంచ్ ఏది చెపితే అది చేయాలని అనేక దఫాలుగా మాపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# రాజు మృత దేహంతో ధర్నా..

## నిలిచిపోయిన ప్రజా రవాణా సౌకర్యం

## ముగ్గురు మోడల్ ఉపాధ్యాయుల సస్పెన్షన్

## మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

## జిల్లా కలెక్టర్ హమీతో ధర్నా విరమణ

**మహముత్తారం, నవంబర్ 12, ప్రభాతవార్త**

మహముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ స్కూల్ పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న జరుపుల రాజు నాయక్ పురుగుల మందు తాగి మృతి చెందగా శనివారం రాజు మృతదేహంతో మోడల్ స్కూల్ ముందు వివిధ కుల సంఘాలు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాజు మృతికి కారణమైన ప్రిన్సిపాల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, టీచర్ సులోచనలను సస్పెండ్ చేయాలని ధర్నా నిర్వహించగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు మహముత్తారం తహశీల్దార్ పాలకుర్తి మాధవిని సంఘటన స్థలికి చేరుకొని కుటుంబ సభ్యులు, ప్రజా, కుల సంఘాల నాయకుల వద్దకు చేరుకొని కలెక్టర్‌తో తహశీల్దార్ చరవాణి ద్వారా మాట్లాడి బాధ్యులైన ప్రిన్సిపాల్‌తో పాటు మరో ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు. మృతుని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించనున్నట్లు వారు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సాకారాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. దహణ సంస్కారాల కోసం రూ.5వేలను ఆకుటుంబానికి అందజేయాలని తహశీల్దార్ మాధవిని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 8గంటలకు మొదలైన ధర్నా సాయంత్రం 4గంటల వరకు కొనసాగిన ధర్నా కలెక్టర్ హమీతో విరమించారు. ఈధర్నాలో వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# పోడు పేరుతో పాడు బుద్ధి

## పోడు పత్రాలు ఇప్పిస్తామని పైసా వసూల్

## నాచారంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



**మల్హర్‌రావు, నవంబర్ 12, ప్రభాతవార్త**

నాచారం గ్రామంలో కొందరు చోట లీడర్లు పోడు భూముల పేరుతో పాడు బుద్ధిపి ప్రదర్శిస్తూ పైసలు వసూళ్లకు పాల్పడుతున్న సంఘటన నాచారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాచారం గ్రామంలో అమాయక నిరుపేద రైతుల వద్ద అక్రమంగా వసూలు చేసినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన సుమారు 290మంది రైతుల నుండి ఒక్కో రైతు నుండి రూ.2500చొప్పున పోడు హక్కు పత్రాలు ఇప్పిస్తామని నమ్మబలికి అమాయక రైతుల వద్ద కొందరు చోట లీడర్లు ఈవ్యవహారానికి తెరలేపినట్లు గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతోంది. 75సంవత్సరాల నుంచి 2005 సంవత్సరం వరకు మోకపై ఉంటూ సాగు చేస్తూ జవీనం గడుపుతున్న వారికి మాత్రమే పోడు పత్రాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ గ్రామంలో మాత్రం కొందరు దళారుల అవతారం ఎత్తి కొత్త, పాత అనే తేడా లేకుండా ఎవరైనా సరే రూ.2500 చోటమోట లీడర్లకు ఇస్తే అన్ని మేమే చూసుకుంటూ హక్కు పత్రాలు కల్పిస్తామనే ఆశ చూపి అమాయక రైతుల నుండి సుమారు రూ.8లక్షల వరకు వసూళ్లకు పాల్పడ్డారని గ్రామంలో బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తుండడం గమనార్హం.

# రోడ్డును కమేస్తున్న చెట్లపొదలు

**గార్ల, నవంబర్12 ప్రభాతవార్త:**



రోడ్డుకు ఇరువైపుల రోడ్డును కమ్మేస్తు అల్లుకపోయిన చెట్ల పొదలను తొలగించాలని న్యూడెమక్రసి మండల కమిటి సభ్యులు సిహెచ్ గణేష్ కోరారు. మండల పరిధి శేరిపురం బాలాజీ తండా నుండి పినిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్ళే రహదారికి ఇరువైపుల చెట్లు రోడ్డును కమ్మేస్తు పెరిగిపోయాయన్నారు. మూలమలుపుల వద్ద ఎదుట వాహనాలు రాకపోకలు గమనించడం కష్టతరంగా ఉందని, దీంతో వాహనాలు ప్రమాదాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని, నెలరోజుల క్రితం బాలాజీతండా గ్రామానికి చెందిన వ్యక్తి టూవీలర్, ట్రాక్టర్ ప్రమాదానికి గురై మృతిచెందాడని తక్షణం సంబందిత అధికారులు స్పందించి చెట్లపొదలను తొలగించి ప్రమాదాలను నివారించాలని కోరారు.

# అన్యాక్రాంతమవుతున్న వాగు భూమి..!

## పట్టింపులేని రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారులు..!!

**బచ్చన్నపేట, నవంబరు12 ప్రభాతవార్త :**

మండలంలోని పోచన్నపేట రెవెన్యూ శివారులోని నక్కవానిగూడెం గ్రామం వద్ద పెద్దవాగుపక్కన ఉన్న రైతులు అట్టి భూమిని పలువురు అన్యాక్రాంతం చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. శనివారం పలువురు రైతులు తెలిపిన వివరాల ప్రకారం రెవెన్యూ గ్రామంలోని 1181సర్వే నంబర్‌లోని రైతుల భూమి వాగుపక్కన ఉంటుందని, పెద్దవాగునీరు వెళ్లడానికి తరతరాల నుంచి పట్టా భూముల నుంచే పలువురు రైతులు తమ భూములను వదిలిపెట్టారని అన్నారు. ఈవాగులోని నీరు మండలంలోని కొన్నె గ్రామం నుంచి వస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలోని వాగులో కలుస్తుందన్నారు. కానీ ఇటీవల నక్కవానిగూడెం గ్రామంవద్ద వాగుపక్కన భూమిని కొనుగోలు చేసిన వ్యక్తిమాత్రం తన భూమిలోని మట్టిని వాగునీటి పరివాహానికి అడ్డుగాపోస్తున్నాడని, దీంతో నీరుఅంతా ఒకేచోట నిల్వ ఉండి పక్క రైతుల భూములలోకి వెళ్లి గండ్లుపడే ప్రమాదం ఉందన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోవాలని లేనిపక్షంలో రైతులు అందరు కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.



